# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





కూటమి నేతలకు వినతి పత్రాలను అందజేసిన చర్మకార సంఘం నేతలు


అనంతపురము | సంపుటి:02 | సంచిక:154 | గురువారం | ఫిబ్రవరి 06, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Ananthapuramu, Eluru , Kadapa, Kakinada, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana




## కుంభమేళాకు మోడీ..

# త్రివేణీ సంగమంలో ప్రధాని పుణ్యస్నానం

ప్రయాగ్‌రాజ్: దేశంలో జరుగుతున్న అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్‌లో ప్రధాని మోదీ పుణ్య స్నానం ఆచరించారు. ప్రయాగ్ రాజ్‌లోని త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ బుధవారం ఉదయం 11:15 గంటలకు పుణ్య స్నానం చేశారు. తద్వారా 144 ఏళ్లకు వచ్చే మహా కుంభమేళాలో పాల్గొన్న తొలి భారత ప్రధానిగా నరేంద్ర మోదీ నిలిచారు. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల నుంచి ప్రముఖులు, విదేశీయులు సైతం ఆధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళాలో పాల్గొన్నారు. కుంభమేళాకు హాజరై పుణ్య స్నానాలు ఆచరిస్తే దోషాలు తొలగిపోయి, అంతా మంచే జరుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. ప్రధాని మోదీ మహాకుంభమేళాకు వచ్చిన సందర్భంగా అధికారులు భద్రత కట్టుదిట్టం చేశారు. త్రివేణి సంగమం వద్ద సైతం పలు జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న కుంభమేళాకు వస్తారని షెడ్యూల్ ఖరారు చేశారు. ఇందులో భాగంగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. యూపీలోని ప్రయాగ్ రాజ్‌లోని త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు అధికారులు. ఢిల్లీ నుంచి విమానంలో బయలుదేరిన ప్రధాని మోదీ బుధవారం ఉదయం 10 గంటలకు ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. అటు నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్లారు. అరైట్ ఘాట్ నుంచి యూపీ సీఎం ఆదిత్యానాథ్ మరికొందరితో కలిసి బోటులో ప్రయాణించి కుంభమేళా జరుగుతున్న త్రివేణి సంగమానికి ప్రధాని మోదీ చేరుకున్నారు.


మిగతా 2లో




# ఏపీలో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు చేయండి

-కేంద్రరక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి

-ఢిల్లీలో రెండోరోజూ వరుస భేటీలతో బిజీబిజీగా మంత్రి

- కేంద్రమంత్రులతో వేర్వేరుగా సమావేశం

న్యూఢిల్లీ: ఢిల్లీలో రాష్ట్ర విద్య,ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ బిజీబిజీగా గడుపుతున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో లోకేశ్ భేటీ అయి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించిన సంగతి తెలిసిందే. ఇకపోతే రెండోరోజు అయిన బుధవారం కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.


మిగతా 2లో






# వాహనశ్రేణిలోని డ్రైవర్ మృతిపై సీఎం చంద్రబాబు సంతాపం

-సీఎం వాహనశ్రేణిలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తోన్న ఎండీ అమీన్ బాబు గుండెపోటుతో మృతి

-సీఎం కాన్వాయ్‌లోని వాహనశ్రేణిలో డ్రైవర్‌గా సుదీర్ఘకాలంగా అమీన్ బాబు విధులు

-అమీన్ బాబు మృతిపట్ల విచారం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు

-అతని కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ


2




# అన్యమత ఉద్యోగులను ఇంటికి పంపుతున్న టీటీడీ



ప్రజాభూమిప్రతినిధి,తిరుమల

అన్యమత ఉద్యోగులపై టీటీడీ చర్యలు ప్రారంభించింది. పద్దెనిమిది మందిని బదిలీ చేస్తూ నిర్ణయంతీసుకున్నారు. టీటీడీ మహిళ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ అయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్, టీటీడీ అనుబంధ విద్యాసంస్థల్లోని లెక్చరర్లు, వసతి గృహ వార్డెన్లు, తదితరులు మొత్తం 18 మందిని బదిలీ చేశారు. టీటీడీలో ఉన్నత స్థాయిలో అన్యమతాలకు చెందిన వారు ఉన్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. కొండపై మాంసాహారం, గంజాయి, మద్యం దొరుకుతున్నాయని, దీనివల్ల తిరుమల క్షేత్రం పవిత్రత దెబ్బతింటోందని, అన్యమత ప్రచారం చాపకింద నీరులా విస్తరిస్తోందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీటీడీ చైర్మన్ బాధ్యతలు చేపట్టిన వెంటనే అన్య మత ఉద్యోగుల్ని బదిలీ చేస్తామని ప్రకటించారు.


మిగతా 2లో


# విశాఖ కేంద్రంగా రైల్వేజోన్.. ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రం

- 4 డివిజన్లతో కొత్త రైల్వే జోన్




న్యూఢిల్లీ ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష నెరవేరింది. విశాఖ రైల్వే అభివృద్ధికి చారిత్రాత్మక ముంద డుగు పడింది. కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రకటించింది. విశాఖ పట్నం ప్రధాన కేంద్రంగా విశాఖ రైల్వే జోన్‌లో నాలుగు డివిజన్లు విశాఖపట్నం డివిజన్, విజయవాడ డివిజన్, గుంటూరు డివిజన్, గుంతకల్ డివిజన్ ఉంటాయి. ఈ మేరకు బుధవారం నాడు ఉత్తర్వులు సైతం జారీ చేసింది. వాల్తేరు రైల్వే డివిజన్‌ను కొనసాగిస్తూ, విశాఖపట్నం డివిజన్‌గా పేరు మార్చుతూ రైల్వే బోర్డు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష సాకారం చేయడంతో పాటు, రైల్వే ఉద్యోగుల్లో సందేశాలను తొలగించింది.


మిగతా 2లో


# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి అస్వస్థత



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అస్వస్థతకు గురయ్యారు. పవన్ కళ్యాణ్ వైరల్ ఫీవర్ బారిన పడ్డారు. ఆయన జ్వరంతో పాటు స్పాండిలైటిస్ తో బాధపడుతున్నారని సీఎంవో వర్గాలు వెల్లడించాయి. వైద్యుల సూచన మేరకు పవన్ కళ్యాణ్ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారని పేర్కొన్నాయి.దీంతో నేడు జరగబోయే క్యాబినెట్ సమావేశానికి పవన్ కళ్యాణ్ హాజరు కాలేకపోవచ్చని తెలిపాయి. ఫిబ్రవరి 6వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ కేబినెట్ సమావేశం జరగబోతోంది.


మిగతా 2లో


# ఈసారి జగనన్న 2.0 కొంచెం వేరు



-కార్యకర్త కోసం జగనన్న 2.0 ఎలా పని చేస్తాడో చూపుతా

-పార్టీ కార్యకర్తలకు అండగా మీ వైయస్ జగన్ ఉంటాడు

-విజయవాడ వైయస్ఆర్‌సీపీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశం

-చంద్రబాబు పాలనలో మన పార్టీ కార్యకర్తలకు వేధింపులు

-కార్యకర్తల ఇబ్బందులు, వారి బాధలన్నింటినీ గమనించాను

-వారు ఎదుర్కొంటున్న సమస్యలనూ చూస్తూనే ఉన్నాను

పార్టీలో ప్రతి కార్యకర్తకు మీ వైయస్ జగన్ అండగా ఉంటాడు

వైయస్ జగన్ స్పష్టీకరణ


2




ప్రజాభూమి

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి అస్వస్థత

మొదటిపేజీ తరువాయి

సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరగనున్న ఈ కేబినెట్ భేటీలో వచ్చే బడ్జెట్ సమావేశాలపై చర్చించనున్నట్లు సమాచారం. అంతేకాకుండా వివిధ అంశాలపై ఈ మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది.2025-26 బడ్జెట్ నీ ప్రవేశపెట్టేందుకు, ఏపీ శాసనసభ సమావేశాలు నిర్వహించేందుకు, బడ్జెట్ సమావేశాల నిర్వహణకు సంబంధించి ఈ మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నారు. అంతేకాకుండా త్వరలో రాష్ట్రంలో ప్రారంభించనున్న సంక్షేమ పథకాల పైన ఈ కేబినెట్ లో చర్చ జరిగే అవకాశం ఉంది. ఈ కేబినెట్ సమావేశానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరు కాలేకపోవచ్చు అని సీఎమ్‌ఓ వర్గాలు వెల్లడించాయి.

# ఏపీలో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు చేయండి

మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని కోరారు. డిఫెన్స్ రంగం పరికరాల తయారీలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు వస్తున్న నేపథ్యంలో కొన్ని యూనిట్లు ఏపీకి వచ్చేలా సహకరించాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను మంత్రి నారా లోకేశ్ కోరారు.

**కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో లోకేశ్ భేటీ**

గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా తయారుచేసిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పట్టాలు ఎక్కిస్తున్నామని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. కేంద్రం అందించిన సహకారంతో రాష్ట్ర రాజధాని అమరావతి పనుల పురోగతి, పోలవరం పనులు సాగుతున్న తీరును కేంద్ర రైల్వేశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు తెలిపారు. గత పాలకుల అనాలోచిత విధానాలతో రూ.10లక్షల కోట్ల అప్పుల్లో మునిగిన ఏపీకి కేంద్రప్రభుత్వం ఆక్సిజన్ అందిస్తోందని అంటూ రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఏపీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తోందని మంత్రి లోకేశ్ తెలిపారు. కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ ఏపీ అభివృద్ధికి తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లోకేశ్‌తో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు రాజ్‌నాథ్‌ని కలిశారు.

**కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో లోకేశ్ భేటీ**

ఇకపోతే ఈనెల 4న ఢిల్లీ చేరుకున్న రాష్ట్ర విద్య,ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో భేటీ అయ్యారు. రైల్వే బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అత్యధికంగా కేటాయింపులు చేసినందుకు కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మత్రి అశ్వినీ వైష్ణవ్‌కు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ రైల్ భవన్‌లో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేశ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను మంగళగిరి చేనేత శాలువాతో మంత్రి నారా లోకేశ్ సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ లో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల అభివృద్ధి కి తీసుకుంటున్న చర్యలు, నూతనంగా తీసుకొచ్చిన పాలసీల గురించి కేంద్ర మంత్రికి లోకేశ్ వివరించారు.

**డేటా సిటీకి సహకరించాలి: మంత్రి లోకేశ్**

ఏపీలో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెట్టుబడులు ఆకర్షించేందుకు ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానంలో త్వరితగతిన అనుమతులు ఇవ్వడమే కాకుండా, ప్రాజెక్టులు త్వరితగతిన ఏర్పాటయ్యే విధంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎడ్యుకేషన్ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేశ్ కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రాబోతున్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని...ఇందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నంలో తాము ఏర్పాటు చేయాలనుకుంటున్న డేటా సిటీకి సహకరించాలని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను రాష్ట్రమంత్రి నారా లోకేశ్ కోరారు.

**ఎలక్ట్రానిక్స్ కంపెనీల ఏర్పాటుకు సహకరించండి: మంత్రి లోకేశ్**

'ఆర్టిఫియల్ ఇంటెలిజెన్స్ విప్లవంతో డేటా సిటీలకు పెద్దఎత్తున డిమాండ్ రాబోతుంది. ఏఐతో వస్తున్న అవకాశాలు అందిపుచ్చుకుంటూ డేటా సిటీల ఏర్పాటుకు అవసరమైన ప్రత్యేక పాలసీల రూపకల్పన, సింగిల్ విండో పద్ధతిలో కేంద్రం నుండి అనుమతులు సులభతరం చేయాలి అని మంత్రి నారా లోకేశ్ కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు విజ్ఞప్తి చేశారు. 'రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ కంపెనీల ఏర్పాటుకు సహకారం అందించండి. డేటా సిటీలు, ఎలక్ట్రానిక్స్ కంపెనీల ఏర్పాటుతో ఏపీ యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు వస్తాయి, ఇందుకు మీ సహకారం అవసరం.

2047 కి 30 ట్రిలియన్ డాలర్లకు దేశ ఆర్థిక వ్యవస్థ చేరాలన్నది ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యం. కేంద్ర సహకారంతో ఏఐ రంగంలో రాబోతున్న అవకాశాలు అందిపుచ్చుకొని వికసిత్ భారత్ లక్ష్యంలో ఏపీ భాగస్వామి అవుతుంది'అని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. 'ఐదేళ్ల లో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకొని ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నాం. మంగళగిరిలో ఎన్నో ఏళ్లుగా 800 నిరుపేద కుటుంబాలు నిరుపయోగంగా ఉన్న రైల్వే భూముల్లో నివసిస్తున్నారు. మానవతా దృక్పథంతో ఆ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించండి. అక్కడ నివసిస్తున్న పేద కుటుంబాలకు శాశ్వత ఇళ్ల పట్టాలు అందజేస్తాం' అని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను విద్య,ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్ కోరారు.

# ఈసారి జగనన్న 2.0 కొంచెం వేరు

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:

''ఈసారి జగన్ 2.0ని చూడబోతున్నారు.. ఈ 2.0 వేరేగా ఉంటుంది'' అంటూ వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కార్యకర్తల కోసం వైయస్ జగన్ ఎలా పనిచేస్తాడో చూపిస్తా. తొలివిడతలో ప్రజల కోసం తాపత్రయం పడ్డాను. వారికి మంచి చేసే విషయంలో కార్యకర్తలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వలేకపోయాను. ఇప్పుడు చంద్రబాబు మిమ్మల్ని పెడుతున్న కష్టాలు, బాధలను చూశాను. ఎక్కడ ఉన్నా తీసుకువచ్చి చట్టం ముందు నిలబెడతా. అక్రమ కేసులు పెట్టిన వారిపై ప్రైవేటు కేసులు వేస్తాం'' అని వైయస్ జగన్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో విజయవాడ నగరపాలక సంస్థ వైయ స్ఆర్ సీపీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా వైయస్ జగన్ ఏం మాట్లాడారంటే..:

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తప్పకుండా మళ్లీ గెలుస్తుంది. రాష్ట్రాన్ని 30 ఏళ్ల పాటు పరిపాలిస్తాం. ఒక్కటే గుర్తు పెట్టుకొండి. ఈసారి జగనన్న 2.0 కొంచెం వేరుగా ఉంటుంది. ఈసారి జగనన్న 2.0 కార్యకర్త కోసం ఎలా పని చేస్తుందో చూపిస్తాం. ఇది కచ్చితంగా చెబుతున్నాను. జగనన్న 1.0 లో కార్యకర్తలకు అంత గొప్పగా చేయలేకపోయి ఉండొచ్చు. ప్రతి పథకం, ప్రతి విషయంలో మొట్టమొదటగా ప్రజలే గుర్తుకు వచ్చి వారి కోసమే తాపత్రయపడ్డాను. వారి కోసమే నా టైం కేటాయించాను. ప్రజల కోసమే అడుగులు వేశాను. కానీ ఇప్పుడు చంద్రబాబు మన కార్యకర్తలను పెడుతున్న ఇబ్బందులు చూశాను. కార్యకర్తల బాధలను గమనించాను. వారి అవస్థలను చూశాను. అందుకే ఆ కార్యకర్తల కోసం మీ జగన్ అండగా ఉంటాడు. రాజకీయాలలో ఉన్నప్పుడు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు వస్తాయి. ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకొండి. ఆ కష్టాలలో ఉన్నప్పుడు మనం వాటిని ఎలా ఎదుర్కొంటామో అన్నదే మనల్ని నాయకుల్ని చేస్తుంది. కష్టం వచ్చినా మనం మన వ్యక్తిత్వాన్ని కోల్పోకూడదు. ఒక్కసారి వ్యక్తిత్వాన్ని కోల్పోతే ప్రజల్లో చులకన అవుతాం. కష్టాలు ఎల్లకాలం ఉండవు. ఎవరికి ఏ కష్టం వచ్చినా నా కథ గుర్తుకు తెచ్చుకొండి. నన్ను 16 నెలలు జైల్లో పెట్టారు. నా మీద కేసులు వేసింది కూడా కాంగ్రెస్, టుగుదేశం పార్టీ నాయకులే. కేవలం రాజకీయంగా ఎదుగుతున్నానన్న కారణంతో దొంగ కేసులు బనాయించి 16 నెలలు జైల్లో పెట్టారు. కానీ ఏం జరిగింది? బయటకు వచ్చి, ప్రజల అండతో ముఖ్యమంత్రి అయ్యాను. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకొండి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బెదిరిస్తారు. దొంగ కేసులు పెడతారు. జైల్లో పెడతారు. అయినా రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తాం. మీకు మంచి చేసిన వారినీ, చెడు చేసిన వారినీ ఇద్దరినీ గుర్తు పెట్టుకొండి. విజయవాడ కార్పొరేషన్లో 64 స్థానాలుంటే 49 స్థానాలు అప్పట్లో మనం గెలిచాం. తెలుగుదేశం పార్టీకి వచ్చిన స్థానాలు 14, కమ్యూనిస్టులు 1 గెలిచారు. వాళ్లకు కేవలం 14 స్థానాలున్నా.. ఎన్నికలు అయిపోయిన తర్వాత రోజు నుంచి రకరకాల ప్రలోభాలతోనో, భయపెట్టో 13 మందిని తీసుకున్నారు. అయినా ఇంకా 38 మంది నిటారుగా నిలబడ్డారు అని చెప్పడానికి గర్వపడుతున్నాను.

అందుకు కారణం ఏమిటంటే.. కార్పొరేషన్, మున్సిపాలిటీ, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ఏవి తీసుకున్నా కూడా.. అసెంబ్లీ ఎన్నికలు అయిపోయిన మూడేళ్ల తర్వాత వాటికి ఎన్నికలు జరిగితే, మన పార్టీ క్లీన్‌స్వీప్ చేయగలిగింది. ఎన్నికల ముందు ప్రకటించిన మ్యానిఫెస్టోలో 99 శాతం హామీలు అమలు చేశాం. ప్రతి నెలా ఏ పథకం అమలు చేస్తామో బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజే సంక్షేమానికి సంబంధించిన కేలెండర్ విడుదల చేసి.. క్రమం తప్పకుండా ఏటా, ఎక్కడా ప్రజలకు నష్టం జరగకుండా, వారు ఇబ్బంది పడకుండా ఇచ్చిన ప్రభుత్వం దేశ చరిత్రలో ఒక్క వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం మాత్రమే. ఆరోజు కోవిడ్ వంటి ఊహించని పరిణామాలు వచ్చాయి. ఇలాంటి విపత్తు ఒకటి ఉంటుందా? ఇలాంటిది వస్తే రాష్ట్రం, దేశం అతలాకుతలం అవుతుందన్న పరిస్థితులు ఎప్పుడూ ఊహకు కూడా అంది ఉండవు. అలాంటిది వరుసగా రెండేళ్లు కోవిడ్ సమస్యలతో అనుకోని ఖర్చులు పెరిగాయి. మరోవైపు రాష్ట్ర ఆదాయాలూ తగ్గాయి. అయినా ఏ రోజు కూడా మనం సాకులు చెప్పలేదు.

ప్రజలకు పథకాలు ఇవ్వకుండా ఉండేందుకు కారణాలు వెతుక్కోలేదు. సమస్యలు ఎన్ని ఉన్నా ప్రజలకు ఇచ్చిన మాట ఏరోజూ తప్పలేదని వైయస్ఆర్‌సీపీ కార్యకర్తగా గర్వంగా చెబుతున్నాను. ప్రజలకు మంచే చేశాం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విలువల కోసం నిలబడి ఉన్న పార్టీ. నా దగ్గర నుంచి గ్రామస్థాయి కార్యకర్త వరకు ఇది నా పార్టీ అని కాలర్ ఎగరేసుకుని గర్వంగా చెప్పుకునేలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవహరించింది. నిలబడింది. ఇవాళ ఎన్నికలు పూర్తయి దాదాపు 9 నెలలు కావస్తోంది. మనం ఓడిపోయినా కూడా ఈ రోజుకు కూడా మనం గర్వంగా తలెత్తుకుని ప్రజల దగ్గరకు పోగలుగుతాం. వాళ్ల చిరునవ్వుల మధ్య నిలబడి వాళ్ల సమస్యలను వినగలుగుతాం. వాళ్లతో మమేకం కాగలుతాం. కారణం ఏ రోజూ మనం వాళ్లను మోసం చేయలేదు. వాళ్లకు ఏరోజూ అబద్ధాలు చెప్పలేదు. ఏదైతే చెప్పామో అది చేసి చూపించిన తర్వాత వాళ్లకు ఓట్లు అడిగాం కాబట్టి ప్రజల దగ్గర మన విలువ తగ్గలేదు. కానీ, ఎన్నికలు జరిగి 9 నెలలు కూడా తిరక్క ముందే కూటమికి చెందిన ఎమ్మెల్యే మొదలు.. కార్యకర్త వరకు గడప, గడప అంటూ ప్రజల దగ్గరకు వెళ్లే పరిస్థితి లేదు. కారణం ఏ గడపకు వెళ్లినా ఎన్నికలు ముందు వీళ్లు ఇచ్చిన మ్యానిఫెస్టోలో సూపర్ సిక్స్‌లు, సూపర్ సెవెన్‌లు.. వాటిని ప్రజలు తిరిగి చూపిస్తారు. పిల్లలు తమకిస్తామన్న రూ.15వేలు ఏమయ్యాయని ప్రశ్నిస్తారు. ఆ పిల్లల తల్లులు తమ రూ.18 వేలు ఏమయ్యాయని, ఆ ఇంట్లో 50 ఏళ్లు నిండిన ఆ తల్లుల అత్తలు, అమ్మలు తమకిస్తామన్న రూ.45 వేలు ఏమయ్యాయని, అదే ఇంట్లో 20 ఏళ్ల పిల్లవాడు తమకు ప్రతి నెలా ఇస్తామన్న రూ.36 వేల గురించి నిలదీస్తారు. ఇక గ్రామీణ ప్రాంతాలకు వెళితే కండువా వేసుకున్న రైతులు తమ రూ.20 వేల పెట్టుబడి సంగతేంటని నిలదీస్తారు.

ఇలా ఏ ఇంటికి వెళ్లినా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఎన్నికలప్పుడు ఆరోజు మేం చేయకపోతే కాలర్ పట్టుకొండని అన్నారు. అదే మాట గుర్తు చేస్తూ, ఈరోజు ప్రజలు ఎక్కడ కాలర్ పట్టుకుంటారో అని భయపడి రెడ్‌బుక్ రాజ్యాంగం నడుపుతున్నారు. ఎన్నికలు అయిపోయిన 9 నెలల తర్వాత ఇవాళ సంపద సృష్టించడం ఎలాగో చెవిలో చెబితే తెలుసుకుంటానని చంద్రబాబు చెబుతున్నారు. ఇదే మాటను ఆరోజే నేను ఎన్నికల ప్రచారంలో చెప్పాను. 'చంద్రబాబును నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే.. చంద్రబాబును నమ్మడం అంటే పులి నోట్లో తలపెట్టడమే' అని చెప్పాను.మన మ్యానిఫెస్టో, వాళ్ల హామీలు చూపిస్తూ.. చంద్రబాబు చెప్పినవి అమలు చేయడం సాధ్యం కాదని చెప్పాను. ఇప్పుడు సరిగ్గా అదే జరిగింది. చంద్రబాబు పథకాలు అమలు చేయలేక చేతులెత్తేశారు. 'రాష్ట్ర బడ్జెట్ ఇది.. మనం చేస్తున్న కార్యక్రమాలు ఇవి.. వీటికింత ఖర్చవుతుంది. మరోవైపు చంద్రబాబునాయుడు రూ.1.72 లక్షల కోట్లు ఖర్చయ్యే ప్రతిపాదనలు చెబుతున్నాడు. సూపర్ సిక్స్ మోసం. సూపర్ సెవెన్ మోసం'.. అని చెబుతూ, మనం ఏం చేయగలుగుతాం అనేది కూడా ప్రజలకు అర్థం అయ్యేట్లుగా చెప్పాం. ఆరోజు కూడా మన ప్రజా ప్రతినిధులు, మన శ్రేయోభిలాషులు నా దగ్గరకు వచ్చి మనమూ సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ చెబుదామన్నారు. కానీ నేను ఒక్కటే చెప్పాను. రాజకీయాల్లో ఉన్నప్పుడు విలువలు, విశ్వసనీయత లేని రాజకీయాలు చేయడం అనవసరం అని చెప్పాను. ఏదైతే చేయగలుగుతామో అదే చెప్పాలి. చేయలేనిది చెప్పి, ప్రజలను మోసం చేయడం ధర్మం కాదని చెప్పాను. ఓడిపోయాం ఫరవాలేదు. ప్రతిపక్షంలో కూర్చున్నాం అదీ ఫర్వాలేదు. మరలా అదే రోజుకు వెనక్కి తిరిగి వెళితే.. ఇదే విధంగానే మరలా చెబుతాం.. కారణం రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయతకు అదే అర్థం. జమిలి అంటున్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అదే విలువలు, విశ్వసనీయత అన్న పదం మీద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరలా అఖండ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. ఎందుకంటే ఇప్పటికే ప్రజలకు చంద్రబాబు నైజం పూర్తిగా అర్థం అవుతోంది. గత ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ పూర్తిగా పక్కకు వెళ్లిపోవడం ఒక అంశం అయితే, రెండో అంశం వ్యవస్థలన్నీ పూర్తిగా నిర్వీర్యం అయిపోయాయి. చంద్రబాబు ప్రభుత్వం రాక మునుపు మన ప్రభుత్వంలో ప్రతిదీ పగడ్బందీగా జరిగింది. అదే ఇప్పుడు చంద్రబాబు ఎందుకు చేయలేకపోతున్నాడనే చర్చ ప్రతి ఇంట్లోనూ జరుగుతోంది. జగన్ ఉన్నప్పుడు స్కూళ్లు బాగుపడ్డాయి. ఇంగ్లిషు మీడియం వచ్చింది. నాడు–నేడుతో స్కూళ్లు బాగుపడ్డమే కాకుండా సీబీఎస్ఈ నుంచి ఐబీ వరకు ప్రయాణం మొదలుపెట్టాడు. ఆరో తరగతి నుంచి ప్రతి తరగతి గది డిజిటైజ్ అయింది.

జగన్ ఉన్నప్పుడే 8వ తరగతి పిల్లాడి చేతిలో ట్యాబ్‌లు కనిపించేవి. మరోవైపు ప్రైవేట్ బడులు ప్రభుత్వ బడులతో పోటీ పడే పరిస్థితి రాష్ట్రం ఎప్పుడైనా చూసిందంటే.. అది కేవలం వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే జరిగింది. మొదటిసారిగా గవర్నమెంటు బడులలో నో వేకెన్సీ బోర్డులు కేవలం మన ప్రభుత్వం ఉన్నప్పుడు మాత్రమే కనిపించాయి. మన హయాంలో క్రమం తప్పకుండా తల్లులకు అమ్మఒడి ఇచ్చి, తల్లులను ప్రోత్సహిస్తూ పిల్లలను బడులకు పంపిస్తూ.. వాళ్లు ఎదగాలని, భావి ప్రపంచంతో పోటీ పడాలని, వారు ఎంతో ఎదగాలని పిల్లల చదువుల్లో మార్పు తీసుకొచ్చిన రోజులు మన పాలనలో చూస్తే.. కేవలం 9 నెలల్లో ప్రభుత్వ స్కూళ్ల పరిస్థితి చూస్తే.. నాడు–నేడు పాయో. అమ్మఒడి పాయే. ఇంగ్లిషు మీడియం పాయే. ఆరో తరగతి నుంచి తరగతి గదులు డిజిటైజేషన్ కార్యక్రమమూ పాయే. ఎనిమిదో తరగతి పిల్లలకు ట్యాబులకు ఇచ్చే కార్యక్రమం పాయే. మూడో తరగతి నుంచి సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్ పాయే.. వీళ్ల పాంప్లెట్ పేపర్ ఈనాడులో చూశాను. 70 శాతం బడుల్లో 70 మంది పిల్లలు కూడా లేరు అని రాశారు. అది వీళ్ల తప్పిదం వల్ల అని రాయకుండా అది కూడా మన తప్పిదం వల్లే జరిగిందని రాశారు. పేదవాడికి ఆరోగ్యం బాగా లేకపోతే ఆ పేదవాడి పరిస్థితి ఇవాళ దయనీయంగా తయారైంది. నెట్‌వర్క్ ఆస్పత్రులకు వెళ్లే పేదవాడికి ఉచితంగా ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందించే పరిస్థితి లేదు. మొట్టమొదటిసారిగా రైతులకు ఆర్బీకేలు తీసుకుని రావడం, ఇ–క్రాప్ చేయడం, దళారీ వ్యవస్థ తీసివేసి ఆర్బీకే ద్వారానే రైతులకు కనీస గిట్టుబాటు ధర లభ్యమయ్యేలా కొనుగోలు చేయడం, అక్కడే అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్ కూర్చుని వ్యవస్థను మార్చేలా తీసుకున్న చర్యలన్నీ కూటమి ప్రభుత్వంలో నాశనం అయ్యాయి. ఇవాళ వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్యేలు, ఆ పార్టీ ప్రజలకు మంచిగా కనిపిస్తున్నారు. ఆ స్థాయిలో 9 నెలల కాలంలోనే కూటమి నేతలు దారుణంగా తయారయ్యారని వైయస్ జగన్ వివరించారు.

# అన్యమత ఉద్యోగులను ఇంటికి పంపుతున్న టీటీడీ

మొదటిపేజీ తరువాయి

వెంటనే ఇతర మతాలకు చెందిన వారి వివరాల్ని సేకరించారు.ఇప్పుడు టీటీడీలో పని చేస్తూ అన్యమత ప్రచారం చేస్తూ తిరుమల పవిత్రతకు భంగం కలిగిస్తున్న వారిని గుర్తించి 69 మందితో కూడిన ఓ జాబితాను టీటీడీ రూపొందించింది. వీరిలో టీటీడీ ఉద్యోగులతో పాటు రిటైర్ అయిన ఉద్యోగులు కూడా వున్నట్టు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు గుర్తించారు. దీంతో ఉద్యోగులను బదిలీ చేయాలని నిర్ణయించారు. టీటీడీలో ప్రస్తుతం మరో 300 మంది అన్యమతస్తులు వివిధ విభాగాల్లో పని చేస్తున్నట్లుగా భావిస్తున్నారు. నేరుగా క్రైస్తవులు గా ఉన్న వారిని గుర్తించడం సులువే కానీ మతం మారిన వారిని గుర్తించడం టీటీడీ వర్గాలకు సవాల్ గా మారింది. మతం మారిన వారు గుట్టుగా అన్యమత ప్రచారం చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. శ్రీవారి ఆదాయాన్ని జీతంగా తీసుకుంటూ శ్రీవారిపై నమ్మకం లేకుండా వ్యవహరించే వారిని పట్టుకోవడం పెద్ద టాస్క్ గా మారింది. గతంలో చీఫ్ సెక్రటరిగా ఎల్వీ సుబ్రహ్మణ్యం ఉన్నప్పుడు ఆయన అనుమానం ఉన్న ఉద్యోగుల ఇంటికి నేరుగా వెళ్లి పరిశీలన చేసేవారు. అప్పట్లో పలువురు ఇలా మతం మారిన ఉద్యోగుల్ని పట్టుకున్నవారు. తర్వాత ఆయన హఠాత్తుగా బదిలీ అయ్యారు. నవంబర్ 18, 2024 టీటీడీ బోర్డు తీర్మానం, ఎండోమెంట్ యాక్ట్ 1060, 1989 ప్రకారం హిందూమత సంప్రదాయాన్ని అనుసరిస్తామని ప్రమాణం చేసి టీటీడీలో ఉద్యోగం పొందిన కొందరు ఉద్యోగులు నేడు అన్యమతాన్ని అభ్యసిస్తూ... భక్తుల మనోభావాలను, టీటీడీ పవిత్రతను దెబ్బతీస్తున్నారని టీటీడీ బోర్డు ఆగ్రహం వ్యక్తంచేస్తోంది. హిందూ మతేతర కార్యక్రమాల్లో పాల్గొంటూనే, టీటీడీ ఉత్సవాల్లోనూ పాల్గొంటే ఇక కఠిన చర్యలు తీసుకుంటారు. అన్యమత ఉద్యోగుల్లో ఎవరైనా తిరుమల, టీటీడీ అనుబంధ ఆలయాల్లో, ఆలయ అనుబంధ విభాగాల్లో పనిచేస్తున్నట్లయితే వెంటనే బదిలిలో చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఇకపై సదరు ఉద్యోగులను టీటీడీ ఆలయాల్లో ఉత్సవాలు, ఊరేగింపులు ఇతర హిందూ కార్యక్రమాల విధులకు నియమించకూడదని ఆదేశించారు. అన్యమత ఉద్యోగులను ప్రభుత్వ శాఖలకు బదిలీ లేదా విఆర్ఎస్ ఇచ్చి బయటకు పంపాలని ఇటీవల టీటీడీ బోర్డు తీర్మానం చేసింది.

## విశాఖ కేంద్రంగా రైల్వేజోన్.. ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రం

మొదటిపేజీ తరువాయి

132 సంవత్సరాల చరిత్ర కలిగిన వాల్తేరు డివిజన్‌ను కొనసాగిస్తోంది కేంద్రం. వాల్తేరును "విశాఖపట్నం డివిజన్" గా పునర్ నామకరణం చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ హర్షం వ్యక్తం చేశారు. విశాఖ ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ కేంద్రం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం విశాఖ అభివృద్ధికి కీలక మైలు రాయిగా నిలవనుందన్నారు. ఈ 4 డివిజన్లతో విశాఖపట్నం రైల్వే మరింత బలోపేతం కానుంది. మెరుగైన మౌలిక వసతులు, రవాణా సేవలు అందుబాటులోకి రానున్నాయని ఎంపీ శ్రీభరత్ వివరించారు.

దక్షిణ కోస్తా రైల్వే జోన్ – నాలుగు ప్రధాన డివిజన్లు ఇవే..విశాఖపట్నం డివిజన్, విజయవాడ డివిజన్, గుంటూరు డివిజన్, గుంతకల్ డివిజన్

**విశాఖపట్నం రైల్వే అభివృద్ధికి కొత్త దిశ..**విశాఖపట్నం డివిజన్ ఏర్పాటుతో రైల్వే మౌలిక వసతులు మరింత అభివృద్ధి చెందనున్నాయని శ్రీ భరత్ ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం నుంచి మరింత మద్దతు వచ్చే అవకాశం ఉంది. దాంతో రానున్న రోజుల్లో విశాఖపట్నం దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు హబ్‌గా మారనుంది. రైల్వే ప్రాజెక్టుల వేగవంతమైన అమలు, కొత్త రైళ్ల ప్రవేశం, ఆధునికీకరణ ప్రణాళికలు, మెరుగైన ప్రయాణ అనుభవానికి ఇదొక కీలక పరిణామని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కి, సీఎం చంద్రబాబు కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కుంభమేళాకు మోదీ.. త్రివేణీ సంగమంలో ప్రధాని పుణ్యస్నానం

మొదటిపేజీ తరువాయి

త్రివేణి సంగమంలో ఉదయం 11.15 నుంచి 11.30 గంటల ప్రాంతంలో మోదీ పుణ్యస్నానాలు ఆచరించారు. ప్రధాని మోదీ ఆరెంజ్ కలర్ జెర్సీ, బ్లూ కలర్ ట్రాక్ పాయింట్ ధరించారు. చేతిలో రుద్రాక్ష మాల పట్టుకుని కనిపించిన ప్రధాని మోదీ పుణ్యస్నానం ఆచరిస్తూ ఏవో స్తోత్రాలు, శ్లోకాలు చదువుతూ ఆధ్యాత్మికతతో కనిపించారు. ఈ సందర్భంగా సూర్య భగవానుడితో పాటు గంగా నదికి ప్రార్థనలు చేశారు. అనంతరం అక్కడ ప్రత్యేక పూజలలో మోదీ పాల్గొన్నారు. అనంతరం లాంచీలో త్రివేణి సంగమం నుంచి అరైల్ ఘాట్‌కు చేరుకోనున్నారు.

## వాహనశ్రేణిలోని డ్రైవర్ మృతిపై సీఎం చంద్రబాబు సంతాపం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

సీఎం చంద్రబాబు వాహనశ్రేణిలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తోన్న ఎండీ అమీన్ బాబు గుండెపోటుతో మరణించారు. అమీన్ బాబు మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. సీఎం కాన్వాయ్‌లోని వాహనశ్రేణిలో డ్రైవర్‌గా సుదీర్ఘకాలంగా అమీన్ బాబు విధులు నిర్వహిస్తున్నారు. అర్ధరాత్రి గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తెల్లవారుజామున అమీన్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీఎం చంద్రబాబు.. డ్రైవర్ అమీన్ బాబు మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రభుత్వ పరంగా అమీన్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

## కూటమి నేతలకు వినతి పత్రాలను అందజేసిన చర్మకార సంఘం నేతలు

ఎన్టీఆర్ జిల్లా ప్రజాభూమి ప్రతి నిధి,జి. కొండూరు

ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం వెల్ల టూరు గ్రామములో మినీ లెదర్ పార్క్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని కోరుతూ ఇబ్రహీంపట్నం లో మంగళవారం కూటమి నేతలు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్,రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు ,తెదేపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం,జనసేనా ఇన్ ఛార్జ్ అక్కల గాంధీ లకు వినతి పత్రాలను ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మరియూ మానిటరింగ్ మెంబర్ ,జిల్లా చార్మకార సంక్షేమ సంఘం కార్యదర్శి బట్టప ర్తి రాజు,రాష్ట్ర నాయకులు,జనసేన సీనియర్ నాయకులు బుల్లా రాజులు కలసి సదరు నాయకుల కలిసి అందజేశారు. ఈ సందర్భంగానే వారు మాట్లాడుతూ మీని లెదర్ పార్కు నిర్మాణ పనులు ఎంఎల్ సి ఎన్నికల కోడ్ ఐన తరువాత ప్రారంభిస్తామని వారు హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో చర్మకార సంఘ నాయకులు పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ రమణ మహర్షి స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజా భూమి ప్రతి నిధి,జి.కొండూరు ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణంలో జన్మభూమి రోడ్డులో గల భగవాన్ శ్రీ రమణ మహర్షి స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అన్నదా నం నిర్వహించారు. తిరువూరు పట్టణ వాస్తు వులు తోట చరణ్ కుమార్ తల్లి భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షురాలు భవాని అత్త కీర్తి శేషురాలు తోట అన్నపూర్ణ (పెరుమాళ్ళ అన్నపూర్ణమ్మ)పదవ



వర్ధంతి సంధర్భం గా"మానవ సేవయే మాధవ సేవ" అన్న స్ఫూర్తితో తమ వంతు కర్తవ్యంగా భగవాన్ శ్రీ రమణ మహర్షి స్వచ్ఛంద సేవ సంస్థ లో ఉన్న అంధుల వికలాంగులు అనాధ బాలలు వృద్ధులు దివ్యాంగుల కు అన్నదానం నిర్వహించారు.వారికి ఆశ్రమ నిర్వహకులు కృతజ్ఞతలు తెలియజేసారు. వారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థన చేసారు.

ప్రజాభూమి



## గాయపడిన వ్యక్తికి తుమ్మలపల్లి పరామర్శ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం తామరాడ గ్రామానికి చెందిన దేవినీడి సాయంకాపు ఇటీవల రోడ్డు ప్రమాదనికి గురయ్యారు. విషయం తెలుసుకున్న జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఈ రోజు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు . పరామర్శించిన వారిలో ఎంపీటీసీ గ్నోడ రాజా, అడపా అర్జున, గోకేడ రమణ ఇతరులు ఉన్నారు.
రల్ సి ఐ డి ప్రశాంతకుమార్ ఎస్ ఐ శేఖర్ బాబు క్రైమ్ సిబ్బందిని డి ఎస్ పి అభినందించారు .

## అంగన్వాడి అభివృద్ధి దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ ఆదేశాల మేరకు అంగన్వాడిలో ప్రతినెల 5వ తేది ఇసీసీఇ రోజు సెంటర్ యానాదుల కాలనీ కోడ్ 268 నందు అభివృద్ధి దినోత్సవం 0 నుండి 3 సంవత్సరాల పిల్లల ఎదుగు దలలో ప్రాముఖ్యత గురించి సిడిపిఓ దుర్గాదేవి, సూపర్వైజర్ మణి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు మరియు అంగన్వాడి సెంటర్ నందుగల చిన్నారులకు వారి వారికి అందవలసిన సరుకులు సక్రమంగా అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకుని పిల్లల ఎదుగుదలకు ఇవ్వాల్సిన పోషకాహారాలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపివో దుర్గాదేవి, సూపర్వైజర్ మణి, అంగన్వాడి వర్కర్ షరీఫా తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు నిబంధనలకు విరుద్ధంగా ఆటో నడిపితే కఠిన చర్యలు తప్పు సీఐ వార్నింగ్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ఆటో యూనియన్ ఆటో డ్రైవర్ కి నిబంధనలకు విరుద్ధంగా ప్యాసింజర్లు ఎక్కించుకున్న ఎక్కడబడితే అక్కడ ఆటోలు పెట్టిన రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పు అంటూ పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు ఎస్ఐ మణికుమార్ ఆటోడ్రైవర్లకి స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడం జరిగింది
బుధవారం పిఠాపురం పిఠాపురం చిన్నమామ పార్క్ ఆపోజిట్ ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు పిఠాపురం టౌన్ ఎస్ఐలు వారి సిబ్బందితో బస్టాప్ సెంటర్లో ఆటో డ్రైవర్ అందరికీ సేఫ్టీ డ్రైవింగ్, పబ్లిక్ సేఫ్టీ మరియు ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్, లైసెన్స్ ఇన్సూరెన్స్ వాటి ప్రాముఖ్యత గురించి పెరుగుతున్నటువంటి, యాక్సిడెంట్లు నివారణ గురించి సూచనలు సలహాలు ఇచ్చి, అదేవిధంగా వారికి ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పై అవగాహన కల్పించడం జరిగింది.

## శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు వార్షిక కళ్యాణ ఉత్సవములు లో భాగం గా పందిరి రాట ముహూర్తం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం పట్నంలో శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానం, పాద గాయా క్షేత్రం %-% మహాశివరాత్రి – 2025 ది : 24-02-2025 వ తేదీ సోమవారం నుండి ది : 28-02-2025 వ తేదీ శుక్రవారం వరకు ప్రతి సంవత్సరం వలె అత్యంత వైభయం గా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండా ప్రశాంతమైన ఆహ్లాదక రమైన వాతావరణం మహాశివరాత్రి %-% 2025 ఉత్సవములు నిర్వహించుటకు రెవెన్యూ డివిజినల్ అధికారి, రెవెన్యూ శాఖ, కాకినాడ వారి అధ్యక్షతన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులుతో ది : 06-02-2025 వ తేదీన మద్యాహ్నం 03:00 గంటలకు సమావేశము ఏర్పాటు చేయడమైనది కావున ప్రింట్ మరియు ఎలెక్ట్రానిక్ మీడియా మిత్రులను తెలియజేయుచున్నామని దేవస్థాన సహాయ కమీషనరు మరియు కార్య నిర్వహణాధికారి శ్రీకాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ తెలియజేసియున్నారు.

## ఏపీ చలనచిత్ర వాణిజ్య మండలి కమిటీ మెంబర్ గా సలాది శీను బాబు

ప్రజాభూమి,కాకినాడ రూరల్



ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర వాణిజ్య మండలి వారు నిర్మాతల మండలి క్యాటగిరిలో కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ వాకలపూడి గ్రామానికి చెందిన సలాది శ్రీనుబాబును ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ మెంబర్ ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాకినాడ వాసులు ఆనందం వ్యక్తపరిచారు. అలాగే సలాది శీను బాబు మాట్లాడుతూ ఈరోజు తెలుగు సినిమా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని సలాది క్రియేషన్స్ తరపున నిర్మాతల మండలి ఫిలిం ఛాంబర్ సభ్యుడు గా ఎంపిక చేసిన కమిటీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉత్తమ ఉద్యోగులకు ఘన సన్మానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

జిల్లాస్థాయిలో ఉత్తమ సిఆర్ఎంటి ఎంపికైన రేణుక, ఉత్తమ అకౌంటెంట్ గా ఎంపికైన కేజీబీవీ పాఠశాల మానసను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివకుమార్ , మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, ప్రత్యేక అధికారి మాధవి మాట్లాడుతూ, క్రమశిక్షణ, పట్టుదల అంకితభావంతో విధులు నిర్వహిస్తే ఉన్నతాధికారుల నుండి తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. రేణుక, మానసలు ఎంతో అంకితభావంతో విధులు నిర్వహించి జిల్లా స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ ఎం టి లు, ఎం ఐ ఎస్ నందిని, కంప్యూటర్ ఆపరేటర్ తోసిఫ్ తదితరులు పాల్గొన్నారు.



## "ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియా"గా "అనంత" తయారు చేయడమే లక్ష్యం

**- బ్రాండ్ అనంతపురం సృష్టించేందుకు కృషి చేయాలి**

**- అనంత ఉద్యాన సమ్మేళనంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

"ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియా"గా అనంతపురం జిల్లాలో తయారు చేయడమే లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. అనంతపురం నగరంలోని బళ్లారి రోడ్ లో ఉన్న ఎంవైఆర్ కన్వెన్షనల్ హాల్ లో బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో అనంత ఉద్యాన సమ్మేళనం (అనంత హార్టికల్చర్ కాన్క్లేవ్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి పయ్యావుల కేశవ్ హాజరై, రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన 13 స్టాల్స్ ను మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జెసి. ప్రభాకర్ రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (హార్టికల్చర్, అగ్రికల్చర్, ఫిషరీస్) వ్యవసాయం, సహకార శాఖ బి.రాజశేఖర్, ఎపి డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్, సెరికల్చర్ డా.కే.శ్రీనివాసులు, ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిఈఓ డా.శేఖర్ బాబు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి., జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ విగ్నేష్ అప్పవు ఐ.ఎఫ్.ఎస్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలైట్ బయో టెక్నాలజీస్, సీనాగ్రో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డిజిటల్ గ్రీన్, సంకల్ప్ రిటైల్ స్టోర్, రామ డ్రిప్ సిస్టమ్స్, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బాయర్ క్రాఫ్ సైన్స్ లిమిటెడ్, జిఎం పవర్ సిస్టమ్స్, ఎకో జెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇఫ్కో, ఫసల్, మొబిటెక్ వైర్లెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, నెట్ ఫిమ్ ఇరిగేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు తమ ఉత్పత్తులను స్టాల్స్ నందు ప్రదర్శించారు. వారి ఉత్పత్తులు రైతులకు ఏ విధంగా ఉపయోగపడతాయో ఆయా సంస్థల ప్రతినిధులు మంత్రి, ప్రభుత్వ విప్ తో పాటు ప్రజా ప్రతినిధులు రాష్ట్ర జిల్లా ఉన్నతాధికారులకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ గా జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్, అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, ఐఆర్టిఎస్,



హైదరాబాద్ కంటైనర్ కార్పొరేషన్ సీనియర్ జనరల్ మేనేజర్ ఆఫీసర్ అనితా బారక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడానికి స్ఫూర్తి అని, ఈ కార్యక్రమాన్ని రైతులకు అంకితం చేస్తున్నామని అన్నారు. రైతాంగం జీవితంలో మార్పు తీసుకురావాలని తమ ప్రధాన ఉద్దేశం అని, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల జిల్లా కలెక్టర్ ని అభినందిస్తున్నానన్నారు. ఒక చిన్న ప్రయత్నంతో అనంత ఉద్యాన సమ్మేళనం కార్యక్రమాన్ని మొదలుపెట్టామని, దాదాపు 64 సంస్థలు ఈ కార్యక్రమానికి హాజరయ్యాయన్నారు. జిల్లా రైతాంగానికి బాసటగా నిలబడడమే తమ ఉద్దేశమని, ఎన్నికల్లో ఉమ్మడి అనంత జిల్లాలో 14 స్థానాలకు అన్ని స్థానాలకు గెలిపించిన రైతాంగానికి తాము అండగా ఉంటామన్నారు. నారు పోసే దగ్గర నుంచి పంట ఉత్పత్తులను నమ్ముకునే వరకు రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు. జిల్లాలో మిరప, దానిమ్మ, సీతాఫలం లాంటి 24 పంటలు పండిస్తున్నారని, రైతు కష్టపడి పంట పండిస్తే సరైన మద్దతు ధర దక్కడం లేదని, వారిని ఆదుకుంటా మన్నారు. అనంత జిల్లాను ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియాగా తయారు చేయడమే తమ లక్ష్యం అని, బ్రాండ్ అనేది చాలా ముఖ్యమని, బ్రాండ్ ఆంధ్ర ప్రదేశ్ సాధనకు కృషి చేస్తామన్నారు. గత ఐదేళ్ల కాలంలో ఒక గంప మన్ను కూడా ఎత్తివేయలేదని, తాము అధికారంలోకి వచ్చిన ఐదు నెలల కాలంలోనే హెచ్ఎన్ఎస్ఎస్ కాలువపై జంగిల్ క్లియరెన్స్ చేస్తున్నామని, ఒక్క సీజన్లోనే హంద్రీనీవా కాలవ వెడల్పు పనులు చేపడతామన్నారు. అవకాశం ఉన్న ప్రతి ఎకరాకి నీళ్లు ఇవ్వాలనే తమ లక్ష్యమని, హంద్రీనీవా కాలవ వెడల్పు పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అనంతపురం జిల్లా ఫ్రూట్ బాల్ ఆఫ్ ఇండియా గా మారుతుందని, ఖచ్చితంగా మీ పెట్టుబడులకు విలువ పెరుగుతుందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా రైతు జీవితంలో మార్పు చేస్తున్నామన్నారు. షేర్ మార్కెట్లో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ రానున్న కాలంలో ఉద్యాన పంటలలో ఐటీ ఉద్యోగులు కూడా పెట్టుబడులు పెడితే మరిన్ని లాభాలు, లాభాలు వస్తాయని, ఆ దిశగా ఐటి ఉద్యోగులు ముందుకు రావాలన్నారు.

**జిల్లాను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతున్నాం : - జిల్లా ఇన్చార్జ్ మంత్రి టీజీ.భరత్**

వర్చువల్ గా జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతున్నామని, ఇప్పటికే మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతోందన్నారు. ఈ సమ్మేళనం ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు మరింత సహాయకారిగా ఉండేందుకు దోహదం చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకుగాను కృషి చేస్తున్నారని, ఇందులో భాగంగా దావోస్ పర్యటనలో సైతం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు తీవ్ర కృషి చేశారని, దీని ద్వారా రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమలు వచ్చేందుకు అవకాశం ఉందన్నారు.

**జిల్లా నుంచి దాదాపు లక్ష టన్నుల అరటిని ఎగుమతి చేసే ప్రయత్నం మొదలు పెట్టాం : అనంతపురం ఎంపీ**

వర్చువల్ గా పాల్గొన్న అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గా మారిన అనంతపురం జిల్లాలో ఉద్యాన పంటలను ప్రధానమైనవిగా భావిస్తూ రైతన్నలు కష్టపడి పంటలు పండిస్తూ హార్టికల్చర్ పరిశ్రమని దేశవ్యాప్తంగా విస్తరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీనికి ఉదాహరణగా ఈరోజు జిల్లా నుంచి దాదాపు లక్ష టన్నుల అరటిని ఎగుమతి చేసే ప్రయత్నం మొదలు పెట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 65 వేల టన్నుల అరటిని ఎగుమతి చేయడం జరుగుతోందని, దీనిలో ప్రభుత్వంలో కీలకమైన రూ.3,000 కోట్ల టర్నోవర్ ని రైతులు ఇవ్వడం జరుగుతోందని, జిల్లా రైతాంగానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ,ప్రపంచ ప్రసిద్ధి చెందిన మార్కెట్లతో అనంతపురం మార్కెట్ ను ఏవిధంగా అనుసంధానం చేయాలో ఆలోచించాలని సూచించారు. జిల్లాలో పండే చీని, దానిమ్మ, ద్రాక్ష తదితర పంటలు జాతీయ మార్కెట్లో ఎంత ప్రసిద్ధిగాంచాయని, ఇటీవల కాలంలో అరటి, బొప్పాయి లాంటి పంటలు పెద్ద ఎత్తున ఉత్పత్తి అవుతున్నాయని వాటికి సరైన మార్కెట్ సౌకర్యం కల్పిస్తే అధిక ధరలు లభిస్తాయన్నారు. టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కోరారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పోరాటానికి కార్మికులు సిద్ధపడాలి, కార్మికసంఘాల పిలుపు

**ధరల కనుగుణంగా కనీసవేతనం 26 వేలు చెల్లించాలి**

**రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని డిమాండ్**

ప్రజా ప్రతినిధి కాకినాడ

లేబర్ కోడ్ల అమలను నిలిపివేసి, రద్దుచేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా ధరలకనుగుణంగా 26వేలు కనీస వేతనం చెల్లించాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.
ఈ అందోళనలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు తాళ్లూరు రాజు మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల లాభాలను మరింత పెంచేందుకు, ఏ హక్కులు లేని కార్మికులను యాజమాన్యాలు దోచుకునేందుకే ఈ నాలుగు లేబర్ కోడ్లు కరోనా సమయంలో గుట్టుచప్పుడు కాకుండా మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. ఆనాడు పార్లమెంటులో వైసీపీ, టిడిపి పార్లమెంటు సభ్యులు వీటికి మద్దతు తెలియజేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఇవి అమలులోకి వస్తే భారీ పరిశ్రమలు సైతం కార్మిక చట్టాల నుండి మినహాయించబడి వాటిలో పనిచేసే కార్మికులు తీవ్ర అన్యాయానికి గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాలు తమ బలప్రయోగంతో




లేబర్ కోడ్లలో ఇష్టానుసారం మార్పులు చేసి కార్మికుల శ్రమను మరింత దొచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అవకాశాలు కల్పించిందన్నారు. 500 లోపు కార్మికులు ఉండే పరిశ్రమలలో సేఫ్టీ అధికారి ఉండాల్సిన అవసరం లేదని, అంబులెన్స్ కూడా తొలగించుకోవచ్చనే ప్రమాదకర నిర్ణయాలు ఈ లేబర్ కోడ్లలో ఉన్నాయని తెలిపారు. యాజమాన్యాలు కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ లాంటి ప్రాథమిక చట్టాలను అమలు చేయకపోయినా వాటిపై విధించే శిక్షలను ఈ లేబర్ కోట్లలో తొలగించి దేశ కార్మిక వర్గాన్ని ఏ హక్కులు లేని బానిసలుగా మారుస్తున్నారని, దీనికి వ్యతిరేకంగా సంఘాలతో నిమిత్తం లేకుండా కార్మికులందరూ ఐక్య పోరాటాలు నిర్వహించడానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబీరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్, కోశాధికారి మలకా రమణ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, టి రాజా, మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకటరావు, రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాదు, ఆఫీస్ కార్యదర్శి రాణి, అజయ్ కుమార్, పాసుబాబు, చంద్రరావు, త్రిమూర్తులు, మెస్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఏడుకొండలు, సాల్మన్ రాజు, విజయ్, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి గుబ్బల ఆదినారాయణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాఘవులు, యేసు, బాలరాజు, దుర్గారావు, నాగేశ్వరరావు, ఏఐసీసీటియు నాయకులు నరసరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకోండి

**: కాపు కార్పొరేషన్ కు 11 యూనిట్లు మంజూరు**

**-మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు**

ప్రజాభూమి హిందూపురం టౌన్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వయం ఉపాధి పథకం కింద రుణాల పొందేందుకు ప్రభుత్వ నిబంధనల మేరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు సూచించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఇందుకు సంబంధించిన వివరాలను వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు హిందూపురం పురపాలక సంఘంలో కాపు కార్పొరేషన్ కింద 11 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. సంబంధిత కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహకారం పొందేందుకు బలిజ, కాపు, ఒంటరి, తెలగ కులస్తులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. స్వయం ఉపాధి పథకం కింద యూనిట్లు నెలకొల్పటకు ఋణాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. కా అలాగే కాపు కార్పొరేషన్ పథకం క్రింద దరఖాస్తు చేసుకునేందుకు 21 నుండి 50సం.లు లోపున వయసు కలిగి ఉండాలన్నారు. దరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చే న ు క ు నే ం ద ు క ు గురువారం ఆఖరి తేదీ కాగా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు ప్రతులతో పాటు కులం, జనన ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్ పోర్టు సైజు ఫోటో, బ్యాంకు పాసుపుస్తకం, సెల్



నెంబరు జతపరచి మునిసిపల్ కార్యాలయములోని మెప్మా విభాగం లో ఈ నెల 7వ తేదీ లోపు సమర్పించాలని తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వివరించారు.

ప్రజాభూమి



# పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలి

## ఐటిడిఏ పీవో కె.రాములు నాయక్



ప్రజాభూమి, బుట్టాయగూడెం

ఐటిడిఏ పరిధిలోని ప్రతి పాఠశాల 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించాలని కోట రామచంద్రపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కె రాములు నాయక్ అన్నారు. మండలంలోని లంకాలపల్లి గిరిజన సంక్షేమ బాలికలఆశ్రమ పాఠశాలను పిఓ రాములు నాయక్ సందర్శించారు. గత సంవత్సరం ఈ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించినందుకు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ పాఠశాల స్ఫూర్తితో ఏజెన్సీ ప్రాంతంలోని ప్రతి పాఠశాల పదవ తరగతి ఫలితాలలో నూరు శాతం సాధించాలని అన్నారు. నైట్ స్టడీ అవర్స్ పై ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో ఉపాధ్యాయ బృందం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. స్టడీ అవర్స్ లో విద్యార్థులకు వచ్చే సందేహాలను నివృత్తి చేయడానికి ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలని అన్నారు. విద్యార్థుల్లో ఎప్పటికప్పుడు ఉత్సాహాన్ని పెంపొందించడానికి స్నాక్స్ అందించాలని చెప్పారు.

# తపస్య స్కూల్ రిజిస్ట్రేషన్ తిరస్కరించడం జరిగింది

## జే ఆర్ జి డి వో ఈ ఓ - రామన్న దొర



ప్రజా భూమి, కామవరపుకోట

తపస్య స్కూల్ రిజిస్ట్రేషన్ కోసం డి ఓ ఈ ఓ లాగిన్ లో రిజిస్ట్రయ్యారని ఈరోజు పరిశీలనకు వచ్చామని జంగారెడ్డిగూడెం డివిజనల్ ఉప విద్యాశాఖ అధికారి ఎం రాజన్న దొర తెలిపారు. కామవరపుకోట మండలంలోని కొత్తూరు చెక్పోస్ట్ వద్ద నూతనంగా చేపట్టిన తపస్య స్కూలు రిజిస్ట్రేషన్ కోసం తమకు తెలిపి ఉన్నారని దాన్ని పరిశీలన చేయడం కోసం కొత్తూరులో నిర్మిస్తున్న భవన నిర్మాణాలను పరిశీలించినట్లు చెప్పారు. తమ పరిశీలనలో 20 24- 20 25 విద్యా సంవత్సరం సంబంధించి ఎటువంటి పర్మిషన్లు ఇవ్వట్లేదని అని చెప్పారు. తమ పరిశీలనలో పాఠశాలకు సంబంధించి ఏ విధమైన పరినేచర్ లేదని చెప్పారు.పాఠశాలకు సంబంధించి ఏ విధమైన సర్టిఫికెట్స్ లేవని చెప్పారు. ఇప్పటికే ఈ విద్యా సంస్థను సంబంధించి సమయం లో సమర్పించినందుకు అర్హత లేదని అని చెప్పారు.తమకు కావలసిన సర్టిఫికెట్స్ లేనందున తమ లాగిన్ లోని ఫైల్ ను రిజెక్ట్ చేసినట్లు చెప్పారు. 20 24బి 20 25 విద్యా సంవత్సరానికి సంబంధించి తపస్యప స్కూలుకు ఏ విధమైన గుర్తింపు లేదని చెప్పారు.పాఠశాల పరిశీలనలో మండల విద్యాశాఖ అధికారి డి సుబ్బారావు, రెండవ విద్యాశాఖ అధికారి చిన్నం ప్రశాంత్ కుమార్, తడికలపూడి పోలీసులు పాల్గొన్నారు.

# ఏపీలో అంబేద్కర్ సోషల్ ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ మిషన్ కింద లబ్దిదారులు లేరు

## ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి.




ప్రజా భూమి, ఏలూరు న్యూఢిల్లీ

ఎస్సీ వర్గాలకు చెందిన యువ పారిశ్రామికవేత్తల ప్రయోజనం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పార్లమెంట్ లో అడిగిన ప్రశ్నకు సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ కేంద్రం మంత్రి డా. వీరేంద్ర కుమార్ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.

కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల కోసం వెంచర్ క్యాపిటల్ ఫండ్ పథకాన్ని 2015లో ప్రారంభించిందని, ఈ పథకాన్ని ఐ.ఎఫ్.సీ.ఐ, వెంచర్ క్యాపిటల్ లిమిటెడ్ అమలు చేస్తోందని, ఎస్సీ విద్యార్థులు, పరిశోధకులు, టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్స్, అటల్ ఇంక్యుబేషన్ సెంటర్స్ వంటి వాటిలో పని చేస్తున్న వారిని ప్రోత్సహించే లక్ష్యంతో 30 సెప్టెంబర్ 2020న అంబేద్కర్ సోషల్ ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ మిషన్ ప్రారంభించినట్లు కేంద్రమంత్రి బదులిచ్చారు.ఆంధ్రప్రదేశ్లో అంబేద్కర్ సోషల్ ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ మిషన్ కింద లబ్ధిదారులు లేరని కేంద్ర మంత్రి తెలిపారు.వెంచర్ క్యాపిటల్ లిమిటెడ్. తన ఆన్లైన్ పోర్టల్ 'ఏవైఈ- మెంటర్' ద్వారా వివిధ పరిశ్రమలలో అనుభవజ్ఞులైన మెంటార్ల నుండి మెంటర్షిప్ ప్రోగ్రామ్ను అందిస్తుందని, ఏప్రిల్ 2022లో ప్రోగ్రామ్ ప్రారంభించినప్పటి నుండి, ఆంధ్రప్రదేశ్లోని ఎస్సీ పారిశ్రామికవేత్తల అభ్యర్థనల ఆధారంగా ముగ్గురు వేర్వేరు మెంటార్లచే ఆరు మెంటర్షిప్ సెషన్లు నిర్వహించారని, ఈ కార్యక్రమం రాష్ట్రాలు, జిల్లాల వారీగా నిర్వహించలేదని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్లోని తెలుగు మాట్లాడే ఎస్సీలకు ఈ పథకం గురించి అవగాహన పెంచడానికి బ్రోచర్లు తెలుగులో అందుబాటులో ఉంచినట్లు కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు

# ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల గెలుపే లక్ష్యం

## జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి గండేపల్లి.

ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జగ్గంపేట శాసనసభ్యులు,టీటీడీ బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. గురువారం జగ్గంపేట రాజమండ్రి రోడ్ లో గల పరిణయ ఫంక్షన్ హాల్లో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అధ్యక్షతన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జగ్గంపేట నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు పెందుర్తి మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, ఉభయగోదావరి జిల్లాల పట్టబధ్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, జగ్గంపేట నియోజకవర్గం జనసేన, బిజెపి ఇన్చార్జి లు తుమ్మలపల్లి రమేష్, దాట్ల కృష్ణ వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నిబద్ధతకు మారుపేరుగా, పార్టీకు విశేష సేవలు అందించిన విద్యావంతుడు, ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు గ్రామ గ్రామాన ఓటర్లతో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో 6,227 ఓటర్లు ఉన్నారని, ప్రతి ఓటరును ప్రత్యక్షంగా కలిసి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం వివరించి ఓటు అడగాలని సూచించారు. నియోజవర్గంలో ఉన్న 14 మంది బూత్ ఇన్చార్జిలను సమన్వయం చేసుకుంటూ కూటమి నాయకులు ముందుకెళ్లాలన్నారు. విద్యావంతులైన ఓటర్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర పురోభివృద్ధి కోసం చేస్తున్న సేవలను వివరించి ఓటు వేసేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, మారిశెట్టిభద్రం, అడబాల భాస్కరరావు,కొత్త కొండబాబు, జాస్తి వసంత్, అడబాల ఆంజనేయులు, ఎర్ర%శీ%శెట్టి బాబ్జి,తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




# మన్యం బంద్ కుఅఖిల భారత రైతు కూలి సంఘం ( ఏ ఐ కె ఎమ్ ఎస్ ) మద్దతు

## సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మల సురేష్

ప్రజాభూమి బుట్టాయగూడెం



12వ తేదీన తలపెట్టిన మన్యం బంద్ కు అఖిల భారత రైతు సంఘం మద్దతు పలుకుతుందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మల సురేష్ తెలిపారు. స్థానిక రామ నరసయ్య భవన్ లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభ స్పీకర్ ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఆదివాసి సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కూటమి ప్రభుత్వంపై, సభాపతిపై రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసి సమాజమంతా ఉద్యమించి తగిన బుద్ధి చెబుతామని అన్నారు. 1917 లోనే ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంతంగా భూమి బదలాయింపు వ్యతిరేక చట్టం గా రూపొందిం చడం జరిగిందన్నారు .అనంతరం 1956లో ఏజెన్సీ ప్రాంతం లోని ఐదో షెడ్యూల్డ్ ప్రాంతం అన్యాక్రాంతం కాకుండా చట్టాన్ని మరింత పటిష్టపరిచారని చెప్పారు.1970 లో 1/70 చట్టాన్ని ఏజెన్సీ ప్రాంత రక్షణ కవచముగా రూపొందించడం జరిగిందని అన్నారు. ఈ ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక చట్టాలు, రాష్ట్ర గవర్నర్ పర్యవేక్షణ ఉండాలని కోరారు. ఆదివాసి గిరిజన సమాజాన్ని అభివృద్ధి వైపు తీసుకురావడం కోసం ఏజెన్సీ ప్రాంత భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించవలసిన అవసరం ఉందన్నారు. అలాంటి ప్రాంతాన్ని నేడు దేశంలో ఎన్ డి ఏ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆదివాసి ప్రజలపై కుట్రలు, కుతంత్రాలు పన్నుతూ ఆదివాసి సమాజాన్ని సర్వ నాశనం చేయడం కోసం పూనుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల అభివృద్ధికి ప్రత్యేకమైన బడ్జెట్ నిధులను కేటాయించి, ఆ ప్రాంతాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లాల్సిన ప్రభుత్వ పెద్దలే ఏజెన్సీ ప్రాంతంపై అభివృద్ధి నిరోధక వ్యాఖ్యానాలు చేయడం హాస్యస్పదముగా ఉందని, స్పీకర్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కోరారు. అభివృద్ధి ప్రభుత్వమే చేయాలి కానీ బడా కార్పొరేటు పెట్టుబడి దారులకు కట్టబెట్టి, ఆదివాసి ప్రాంత సంపదలను దోచిపెట్టడం తగదన్నారు. ఆదివాసి ప్రాంతంలో ఇప్పటికే 1/70 చట్టానికి వ్యతిరేకంగా భూ బదలాయింపులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. చట్టాన్ని పరిరక్షించ ´వలసిన వారే, ప్రాంతాన్ని అభివృద్ధి చేయవలసిన వారే, చట్టాలను సవరించాలని సవరిస్తే తప్ప అభివృద్ధి ఉండదని మాట్లాడటంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విశాఖపట్నం, టూరిజం ఇన్వెస్టర్ సమ్మిట్ లో చేసిన వ్యాఖ్యలను ఖండించాలని అన్నారు, ఈనెల 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 5వ షెడ్యూల్ ప్రాంతం మన్యం బంద్ కు అఖిల భారత రైతు కూలీ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కారం రాఘవ. పి డి ఎస్ యు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్ రామ్మోహన్ లు ఉన్నారు.

# మండలాన్ని యూనిట్గా తీసుకుని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి

## సిపిఐ ఎంఎల్ ప్రజాపంద ధర్నా

ప్రజాభూమి కుక్కునూరు





పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల సర్వం కోల్పోతున్న కుక్కునూరు మండలాన్ని మొత్తాన్ని యూనిటీగా తీసుకొని అందరికీ ప్యాకేజీ ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ ప్రజాబంద ఆధ్వర్యంలో బుధవారంనాడు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంద జంగారెడ్డిగూడెం డివిజన్ కార్యదర్శి సోయం చందర్ రావు అధ్యక్షత వహించారు ఈ ధర్నాలో సిపిఐ ఎంఎం ప్రజాపంద ఏలూరు జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్కే గౌస్ పాల్గొని మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితుల హక్కులను అమలు చేయకుండా చట్టాన్ని పక్కదారులు పట్టిస్తున్నారని ఎన్నో ఏండ్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్ అండ్ ఆర్ ఇవ్వనందునకు కుటుంబానికి 10 లక్షల రూపాయలు పెంచాలని మండలాన్ని యూనిట్గా తీసుకొని 45. 72 కాంటూరు లోఉన్న అన్ని గ్రామాల్ని 41.15 కాంటూరు ప్రాంతంలో చేర్చాలని 18 సంవత్సరాలు నిండిన యువతకు కట్అఫ్ తేదీ లేకుండా 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూములు ఇచ్చిన రైతులందరికీ ఆర్ అండ్ ఆర్ ఇవ్వాలని నాన్ రెసిడెన్స్ పేరుతో తొలగించిన వారిని అర్హుల జాబితాలో చేర్చి పరిహారం ఇవ్వాలని లచ్చిగూడెం గ్రామానికి భూమికి బదులు భూమికి ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంద కుకునూరు మండల కార్యదర్శి కంగాలకల్లయ్య పిఓడబ్ల్యూ ఏలూరు జిల్లా కార్యదర్శి ఎస్కే మున్ని మచ్చా లక్ష్మయ్య మడివి రోశయ్య మచ్చ ప్రశాంత్ ఎం లక్ష్మణరావు వెంకన్న వంశి చరణ్ విజయ కుమారి గణేష్ పవన్ కృష్ణవంశీ కళ్యాణ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక చట్టాలపై నిరసన కార్యక్రమం

**కార్మిక చట్టాలకు విఘాతం కల్గిస్తున్న లేబర్ కోడ్లను రద్దు చేయాలి.**

**అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఉపాది హామీ, వెలుగులో పనిచేస్తున్న వారిని కార్మికులుగా గుర్తించాలి.**

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ విధానాలు విరమించాలి.**

ప్రజాభూమి, వి.ఆర్.పురం.







మండలంలోని రేకపల్లి జంక్షన్ వద్ద నుండి సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక చట్టాలపై అంగన్వాడి వర్కర్స్ తో భారీర్యాలీ గా తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని, తాసిల్దార్ కార్యాలయం వద్ద నినాదాలు చేసి, తదుపరి తాసిల్దార్ సరస్వతి కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని బుధవారం అందించారు. ఈ నిరసనకు మద్దతు తెలిపిన ఆదివాసి గిరిజనసంఘం జిల్లా కార్యదర్శి పులి. సంతోష్ కుమార్, సిఐటియు మండల కార్యదర్శి రాజేశ్వరి, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ రద్దు చేయాలని, కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, కనీస వేతనాలు రూ.26వేలకు పెంచాలని, కార్మికులకు సాంఘిక సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం గత నాలుగేళ్ళ క్రితం కార్మికులకు నష్టం చేస్తూ కార్పొరేట్లకు అనుకూలంగా 29 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోర్టు గా పార్లమెంట్లో ఆమోదింపజేసిందనీ అన్నారు. దానితో దేశవ్యాప్తంగా గత నాలుగేళ్ళ నుండి కార్మికుల దగ్గర నుండి వస్తున్న వ్యతిరేకతకు లేబర్ కోర్టు అమలుకు పూనుకోలేదనీ తెలిపారు. ప్రస్తుతం మూడో సారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ నుండి లేబర్ కోడ్ అమలు చేయడానికి సిద్ధపడుతుందనీ, ఈ లేబర్ కోడ్ అమలు చేస్తే కార్మికులకు శ్రమ దోపిడీతో పాటు ఎటువంటి హక్కు లేకుండాపోతుందనీ, కనుక బేబర్ కోడ్ల అమలు ఆలోచనను వెనుకకు తీసుకోవాలని ఉన్నటువంటి కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేసి కనీస వేతనాలు రూ.26వేలు ఇచ్చి కార్మికులకు న్యాయం చేయాలని, మిడ్ డే మీల్స్ వర్కర్స్ కు వేతనం పెంచాలని, అదేవిధంగా రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీల అమలుకు కృషి చేయాలని ఈసందర్భంగా వారు డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలకు విఘాతం కల్గిస్తున్న లేబర్ కోడ్లను రద్దు చేయాలనీ, స్కీం వర్కర్లుగా ఉన్న అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఉపాది హామీ, వెలుగులో పనిచేస్తున్న వారిని కార్మికులుగా గుర్తించాలనీ, వారికి కనీస వేతనం మరియు పెన్షన్ వంటి సామాజిక భద్రత సౌకర్యాలు కల్పించాలనీ, కార్మికులందిరికీ కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించి అమలు చేయాలనీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ విధానాలు విరమించాలనీ, రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీ మినీ సెంటర్లన్నీ మెయిన్ సెంటర్లుగా అప్గ్రేడ్ చేయాలనీ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సోయం. చిన్నబాబు, పంకు. సత్తిబాబు, జిల్లా సి ఐ టి యు సభ్యులు సున్నం రంగమ్మ, సిఐటియు మండల కార్యదర్శి ఈశ్వరి, కనకమహాలక్ష్మి, ఆశ వర్కర్స్ మండల కార్యదర్శి నూతన, అలివేలు, సాటిలైజర్, మిడ్ డే మీల్స్, ఉపాధి హామీ వర్కర్లు పాల్గొన్నారు.

# మృత్యు మృదంగం చేస్తున్న కోడి పరిశ్రమ.. రోజుకి వందలాది మృత్యువాత పడుతున్న కోళ్లు.

## ఆందోళన చెందుతున్న కోడి పరిశ్రమల రైతులు...

## అంతు చెక్కని వ్యాధితో గంటకు మృత్యువాత పడుతున్న కోళ్లు

ఉభయగోదావరి జిల్లాల ప్రత్యేక ప్రతినిధి






ఉభయగోదావరి జిల్లాలలో అంతు చెక్కని వ్యాధితో వేలాది కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. కోటి పరిశ్రమ నిర్వహిస్తున్న రైతులు నష్టాలు ఊబిలో కూలికి పోతున్నారు. ఉదయ గోదారి జిల్లాలను ఊపేస్తున్న అంతుచిక్కని వైరస్ సోకి లక్షలాది కోళ్లు మృత్యుమృదంగం లో అసులుబాస్తున్నాయి. ఇంకా ఈ వ్యాధి ఏమిటో తెలియని పరిస్థితిలో కోళ్ల పరిశ్రమ రైతులు ఆవేదన. జిల్లాలో అనపర్తి రాజమహేంద్రవరం చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు కాకినాడ జిల్లాలోని కాత్రావులపల్లి జగ్గంపేట ఏలేశ్వరం ప్రత్తిపాడు రాజానగరం పెద్దాపురం తుని పాకిరావుపేట పిఠాపురం భామవరం తదితర ప్రాంతాలలో ఉన్న కోడి పరిశ్రమ అట్టుడికి పోతుంది. పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు సమీపంలో ఉన్న కొల్లేరు సరస్సు ఇతర దేశాల నుండి వచ్చే వలస పక్షుల వలన ఈ అంటువ్యాధి ఉభయగోదావరి జిల్లాలతో పాటు కాకినాడ కోనసీమ జిల్లా నా లోనికి కూడా ఈ వైరస్ చూపి కోళ్లు వేలాదిగా చనిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఉదయానికే సుమారు 50 వేలకు పైనే కోళ్లు మృతి వాత పడినట్లు కోడి పరిశ్రమ రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వైరస్ ఏమిటో తెలియక పశు వైద్య నిపుణులు తికమక పడుతున్నారు. గంటల వ్యవధిలోనే వేలాది కోళ్లు మృత్యువాత పడటంతో దిక్కుతోచని పరిస్థితులలో కోళ్ల పరిశ్రమ రైతులు అట్టడుగు పోతున్నారు. దీనిపై అధ్యాయం చేయడానికి పశు వైద్య నిపుణులు ప్రయత్నాలు ముమ్మారం చేసినట్లు తెలుస్తుంది. కానీ ఇప్పటికే జరగకూడని నష్టం భారీ స్థాయిలో జరిగి ఆత్మహత్య చేసుకునే పరిస్థితిలో రైతాంగం ఉన్నట్లు పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంకా నష్టం భారీగా జరగకుండా తగు చర్య చేపట్టేందుకు ప్రభుత్వం కృషి చేయాలని వారు పేర్కొంటున్నారు.

# ఫిబ్రవరి నెలాఖరులోగా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ప్రభుత్వ పింఛను దారులు, ఫ్యామిలీ పించనుదారులు ఫిబ్రవరి నెలాఖరులోగా తమ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలని ఏపీ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కె. పద్మనాభం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు స%శీ%ఘ నెలవారీ సమావేశం బుధవారం జరిగింది. సంఘ పటిష్టతకు సభ్యులు అందరూ సహకారించాలని కోరారు.ఈ సంవత్సరము లైఫ్ సర్టిఫికెట్ జారీలో రాష్ట్రంలోనే ప్రథమస్థానం లభించిందన్నారు. సంఘ సభ్యులు అందరూ జనరల్ ఫండ్ చెల్లించి సంస్థ ఆర్థిక పరిపుష్టికి సహకరించాలని ఆయన కోరారు. ప్రధాన కార్యదర్శి టి.నూకరాజు ఆదాయ పన్ను చెల్లింపు అంశములపై సభ్యులకు అవగాహన కల్పించారు. కోశాధికారి గునూరి శేషగిరి మనం మన కోసం చందాదారులు బకాయి పడిన రెండవ వాయిదా సొమ్ము చెల్లించాలని కోరారు. టి.ఎస్.ఎస్. దక్షిణా మూర్తి ఆర్థోపెడిక్ సర్జన్ సూర్య గ్లోబల్ (ఆసుపత్రి కాళ్ళనొప్పులు,నడుము నొప్పులు మరియు వివిధ అర్థో పెడిక్ సమస్యలపై అవగాహన కల్పించారు. సమావేశంలో, మూర్తి, నిత్యానందరావు, భాస్కరరావు, విశ్వేశ్వరరావు,సభ్యులు హాజరైనారు.

## స్మార్ట్ సిటీ నగరాన్ని చెత్త రహిత నగరంగా తీర్చి దిద్దడమే మా లక్ష్యం - కమిషనర్ భావన



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ప్రజాసమస్యల పరిష్కారంలో భాగంగా కాకినాడ నగరపాలక కమిషనర్ భావన ఐఏఎస్ బుధవారం తెల్లవారుజాము నుంచి పలు ప్రాంతాల్లో పర్యటించారు. దీనిలో భాగంగా 11వ సర్కిల్లో 37వ డివిజన్ అంబేద్కర్ భవనం ప్రాంతంలో పారిశుధ్య పనుల నిర్వహణ తనిఖీ చేశారు. రోడ్లు, డ్రెయిన్ల పరిశుభ్రత, ఇంటింటా చెత్త సేకరణ ఎలా జరుగుతోంది? వంటి విషయాలపై ఆరా తీశారు. అనంతరం ఏడో సర్కిల్ అన్నమఘాటీ సెంటర్, 26 డివిజన్లలో పారిశుధ్య పనులను పరిశీలించారు. పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో కమిషనర్ వెంట అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ జి శైలజ గెద్దనాపల్లి ఆరోగ్య విస్తరణాధికారి కే భాస్కర్ రావులకు జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీతలకు ఘన సత్కారం





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

జనవరి 26వ తేదీన జరిగిన దేశ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలల్లో జిల్లా ఉత్తమ వైద్యురాలుగా ఏలేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రధాన వైద్యురాలు జి శైలజ, జిల్లా ఉత్తమ ఆరోగ్య విస్తరణాధికారిగా గెద్దనాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణాధికారి కే. భాస్కరరావు లకు ఉత్తమ సేవా పురస్కార లభించింది. దీంతో పట్టణ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో పనిచేస్తున్న హెచ్ వి ఎస్ విజయ ఆధ్వర్యంలో బుధవారం అవార్డు గ్రహీతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ వృత్తిపట్ల శ్రద్ధాసక్తులతో పనిచేస్తే ప్రేమ అభిమానం తో పాటు గౌరవం మర్యాద అవార్డులు వాటి అంతట అవే వస్తాయన్నారు. హెచ్ వి ఎస్ విజయ మాట్లాడుతూ సిబ్బంది విధి నిర్వహణలో సహాయ సహకారాలు అందించిన ఇరువురికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అవార్డు రావడంతో ఏలేశ్వరం గద్దెనపల్లి గ్రామాలను జిల్లా స్థాయిలో గుర్తింపు లభించిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ కె మణికుమార్, ఏఎన్ఎంలు ఆశాలు ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## ఎర్రవరంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

### మినప పంటలో పొగాకు లద్దె పురుగు చేసే నష్టాలను నివారణకు తగు చర్యలు

### మండల వ్యవసాయ శాఖ అధికారి బి.జ్యోతి






ప్రజా ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మినప పంట లోవచ్చే పొగాకు లద్దె పురుగు పంటకు చేసే నష్టాలను నివారించడానికి తగు చర్యలను మండల వ్యవసాయ అధికారి రైతులకు అవగాహన కల్పించారు. ఏలేశ్వరం మండలం లోని ఎర్రవరం గ్రామం లో మండల వ్యవసాయ అధికారిని బి.జ్యోతి ఆధ్వర్యం లో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం చేపట్టారు.ఈ కార్యక్రమం లో భాగం గా మినప పంట లో పొగాకు లద్దె పురుగు పంట కు చేసే హాని గురించి మరియు దాని నివారణ చర్యలు గూర్చి రైతులకు వివరించారు.పొగాకు లద్దె పురుగు యొక్క తల్లి పురుగు (సీతాకోకచిలుక) మొక్క కింద నుంచి 3 నుంచి 4 ఆకుల పై భాగం లో గుడ్లను పెట్టడం జరుగుతుంది.ఈ గుడ్ల నుండి లద్దె పురుగు లార్వా బయటకి వస్తుంది.ఈ లార్వా దశలో ఉన్న లద్దె పురుగు ఆకు దశ ,పూత దశ పిందె దశల లో విపరీతం గా పంట ను తిని పంటకు నష్టం కలుగచేస్తుందన్నారు . దీని నివారణ కు 5 కేజీ లో తౌడులో 500 గ్రా బెల్లం,250 ఎం ఎల్ క్లోర పైరిఫాస్ కలిపి విషపు ఎరను తయారు చేయాలని,ఈ విషపు ఎరను చిన్న చిన్న ఉండలు గా చేసుకుని సాయంత్రం వేళలో పంట లో అక్కడ అక్కడ చల్లుకోవాలని రైతులకు సూచించారు.ఇలా చేయడం ద్వారా పొగాకు లద్దె పురుగు ఈ విషపు ఎర ను తిని మరణిస్తుంది అని ఈ విధం గా మినప పంట లో పొగాకు లద్దె పురుగు ని నివారించు కోవచ్చుని ఆమె తెలిపారు. ఎకరం పొలంలో 10 చొప్పున పక్షి స్థావరాలు పెట్టడం ద్వారా కొంతవరకు నష్టాన్ని తగ్గించుకోవచ్చు అని,పల్లాకు తెగులు నివారణకు ఎకరానికి 10 చొప్పున యెల్లో స్టిక్కీ ట్రాప్స్ పెట్టుకోవడం ద్వారా నివారించుకోవచ్చు అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమం లో వి ఏ ఏ అఖిలాండేశ్వరి, వి హెచ్ ఏ నానిబాబు ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కు జ్యోతుల నవీన్ చేతులమీదుగా 50,000 విరాళం అందించిన పైల శ్రీనివాసరావు

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని జ్యోతుల నవీన్ స్వగృహంలో గోకవరం మండలం గోకవరం గ్రామానికి చెందిన జ్యోతుల నెహ్రూ అనుచరుడు తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు పైల శ్రీనివాసరావు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కు 50,000 విరాళం ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల నవీన్ కు అందజేశారు. ఈ సందర్భంగా పైల శ్రీనివాస రావు మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తన వంతు సాయంగా 50 వేల రూపాయలు విరాళం అందించామని నియోజవర్గంలో మెగా డిఎస్ సీ కోచింగ్ సెంటర్ పెట్టడం, నియోజవర్గం ఆడపిల్లల పెళ్లిళ్లకు 20,000 పెళ్ళికానుక అందించడం, వరద బాధితులకు సహాయం, పాఠశాలలకు మౌలిక వసతుల వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న పౌండేషన్ కు 50,000 విరాళం అందించానని అన్నారు. ఈ కార్యక్రమంలో చిటికల పాండు, పలివెల బాబి, కొండపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి దగ్గర పడుతున్న ప్రారంభంకానీ అభివృద్ధి పనులు

**- అప్పన్నపాలెం బ్రిడ్జి నిర్మాణం చేపట్టేది ఎప్పుడు....**

**- అంతు చెక్కని అధికారుల పోకడ......**

**- లోపభూయిష్టంగా ఏలేశ్వరం నగర పంచాయతీ...**

**- ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఈ నగర పంచాయతీపై దృష్టి సాధిస్తారా.......?**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.

వైయస్సార్ ప్రభుత్వం లో ఏలేశ్వరం మండలం నగర పంచాయతీ శివారు గ్రామమైన అప్పన పాలెం ఏలేరు వారిది అభివృద్ధి పనులకు 40 లక్షల వ్యయం చేసిన లక్ష్యాన్ని చేరుకొని ఏలేశ్వరం నగర పంచాయతీ. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినాన్ని ఏలేరు నది ఒడ్డున ఉన్న శ్రీ రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయానికి మహాశివరాత్రి రోజున వేలాది మంది భక్తులు పుణ్యక్షేస్థానాలు చేసి శివుడికి అభిషేకాలు నిర్వహిస్తారు. 12 దశాబ్దాల నుండి ఈ దేవాలయము ఈ చుట్టుపక్కల ప్రాంతాలకు పేరొందింది. రెండు దశాబ్దాలకు పూర్వం ఏలేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలోనే ఉండేది. అయితే రెండు దశాబ్దాలుగా ఈ పంచాయతీ మేజర్ పంచాయతీ కావడంతో దీనిని నగర పంచాయతీగా మార్పులు చేసుకుంటూ వచ్చారు. ఈనెల 26వ తారీఖున మహా శివరాత్రి పర్వదినాన్ని అత్యంత వైభవంగా శ్రీ రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉంది. గత రెండు సంవత్సరాల క్రితం వైఎస్ఆర్ ప్రభుత్వం పాలనలో 14వ ఆర్థిక సంఘం నిధులతో 40 లక్షల రూపాయల వ్యయంతో ఏలేరు నది ఒడ్డున భక్తులు పుణ్య స్థానాలు చేసేందుకు వీలుగా మెట్ల నిర్మాణం మహిళలకు బట్టల మార్పిడికి సౌకర్యాలు ఏర్పాటు ఏలేశ్వరం మురికి కాలువల నుండి వచ్చే ప్రధాన కాలమును డైవర్ట్ చేసేందుకు నిర్మించిన కాలవతో పాటు మెట్లు ఈ సంవత్సరం వర్షాకాలం కురిసిన వర్షాలకు ఏలేరు ప్రాజెక్ట్ లక్షణార్థమై వరద నీటిని మొదట 1500 నుండి 35 వేల క్యూసెక్కుల వరకు నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేయడంతో అప్పటికే కృంగిపోయిన ఏలేశ్వరం అప్పన్నపాలెం



మధ్య ఉన్న వారధి మరింత కృంగిపోయింది. కాకినాడ జిల్లాకి నలుగురు కలెక్టర్లు మారిన ఇరువురు ఎమ్మెల్యేలు ప్రత్తిపాడు నియోజకవర్గం కి వచ్చిన ఇప్పటివరకు ఆ వంతెన నిర్మాణానికి కృషి చేసే నాధుడే లేకపోయాడు. దీనితో సుమారు 50 గ్రామాలకు రాకపోకలు నేటికీ నిలిచి పోయాయి. అంతేగాక కనీసం నరక మార్గాన్ని వెళ్లేందుకు కూడా వీలు లేకుండా ఆ వంతెన ఏలేరు మిగులు జలాల విడుదలతో మరింత ప్రమాదకరంగా మారింది.

కొంతమంది దాతల సహకారంతో ఈ వంతెన పై నుండి వెళ్లేందుకు మట్టితో కొంచెం కప్పబడటంతో ఆ విధంగా ఇటువంటి అటూ వెళ్లేందుకు సరిచేసిన ఇప్పటివరకు సుమారు ఒక 50 నుండి 70 మంది వరకు ఆ వంతెన శ్లోపులోంచి ఎక్కి దిగడంలో వాహనాచౌదకులు మల్టీ కొట్టి ప్రమాద గురైన పరిస్థితులు ఉన్నాయి. మరి కొంతమంది కాలినడకనే వెళుతూ కిందపడి గాయాలపైన గాయాలు పడిన సంగతి కూడా ఎన్నో జరిగి రక్తస్రావంతో ఆసుపత్రిపాలైన వారు కూడా ఉన్నారని ఆ ఒంటరి పై వెళ్లే వారు పేర్కొంటున్నారు. ఈనెల 26న జరిగే మహాశివరాత్రి పర్వదినాన్ని వచ్చే భక్తుల దృశ్య ఏలేశ్వరం నగర పంచాయతీ ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోవడం విడ్డూరం. ఏలూరు వాగులో దిగి ఉన్న స్థానాలు ఆచరించేందుకు గాని ఏలేశ్వరం పట్టణ ప్రాంతం నుండి వచ్చే మురికి కాలువ నదిలో కలిసే ప్రాంతంలో తీసుకోవాల్సిన చర్యలు గాని కనుచూపుమేరలో కనబడటం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. ఈ నగర పంచాయతీ చైర్పర్సన్ అలమండ సత్యవతి మహిళ కావడంతో ఆమె భర్త అలమండ చలమయ్య తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ గా కొనసాగుతున్నారు. అయితే ఇటీవల ఆయన అనారోగ్యంతో ఉండడంతో ఈ అభివృద్ధి పనులను చేపట్టేం దుకు గాని పర్యవేక్షించడానికి ఆమె తరుపున పని చేసేందుకు





లేనందుకే ఈ అభివృద్ధి పనులను చేపట్టడం లేదని ఏలేశ్వరం పట్టణ వాసులు ఆరోపిస్తున్నారు.

పట్టుమని 15 రోజులు కూడా లేకపోవడంతో మరి ఈ అభివృద్ధి పనులు ఎప్పటికీ చేపడతారు తెలియని పరిస్థితి నెలకొంది. ఏలేశ్వరం నగర్ పంచాయతీకి కొత్తగా వచ్చిన కమిషనర్ మొదట్లో మంచి ఊపుగా ఉండి గుడ్ మార్నింగ్ ఏలేశ్వరం అంటూ ఉదయాన్నే పట్టణంలోని పలు వార్డులను పరిశీలిస్తూ ఆయా వార్డుల్లో నివాసముంటున్న జనాంగానికి అవసరమైన సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన ఫలితం లేకపోయింది. ఏలేశ్వరం పట్టణంలో ఎక్కడ చూసినా పారిశుద్ధ్య లోపం కోతులు కుక్కలు పందుల బెడదతో ప్రజలు అల్లాడిపోతున్నారు అంతేకాక రోడ్లపై ఆవులు ఎద్దులు తిరుగుతూ వాహనచోదకులకు ఇబ్బంది కలిగిస్తున్న పట్టించుకునే నాధుడు లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి నగర పంచాయతీ అధికారులు పట్టణ అభివృద్ధికి చేస్తున్న కృషి ఏంటో బహిరంగంగా వెల్లడించాలని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఏలేశ్వరం పట్టణము పై దృష్టిచారించాలని అలాగే సంక్రాంతి పర్వదినాన్ని అబ్బుర పరిచేలా చర్యలు చేపట్టాలని మంగళ వారం జిల్లా కలెక్టర్ ఏలేశ్వరం పట్టణాన్ని పరిశీలించేందుకు వచ్చినట్లు వచ్చి ఏమి చూడకుండా కాకినాడ చేరుకోవడంలో అధికారులు చేసే అభివృద్ధి కార్యక్రమాలకు పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనబడుతుంది ఈ విషయాన్ని గ్రహించి జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే నగర పంచాయతీలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తూ అప్పన్నపాలం వంతెన నిర్మాణానికి కృషి చేయాలని కోరుతున్నారు. శివరాత్రి పర్వదినానికి సంబంధించి ఏర్పాట్లపై జిల్లా ఉన్నతాధికారులు నగర పంచాయతీ అధికారులపై చర్యలు చేపట్టేందుకు కృషి చేయాలని ఈ పట్టణ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## ప్రత్తిపాడు నియోజకవర్గంలో సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సహాయం అందించండి.

### నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కోరిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ప్రత్తిపాడు నియోజవర్గంలో సాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిడదవోలు లో రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు న్ని ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గం లో వ్యవసాయ ఆధారిత ప్రజలు అధికమని ఉన్నారని తెలిపారు. వారంతా వ్యవసాయము, దాని అనుబంధ రంగాల్లో జీవనం కొనసాగిస్తారని, ప్రస్తుతం దాల్వ పంటలకు సాగునీరు లేక నియోజవర్గంలో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే సత్యప్రభ నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు కి వివరించారు .విశాఖ పట్టణం పారిశ్రామిక అవసరాలకు ఏలేరు ఎడమ కాలువ ద్వారా తరలించే నీటిని నియోజకవర్గ రైతాంగం





వినియోగించుకొనే విధంగా వెసులుబాటు కల్పించాలని ఈ సందర్భంగా మంత్రిని ఆమె కోరారు. ప్రత్తిపాడు నియోజ వర్గంలో దాదాపు నాలుగు ప్రధాన జలాశయాలు ఉన్నప్పటికీ అవి నిరుపయోగంగా ఉన్నాయని, నియోజకవర్గ ప్రజలకు అవి ఏమాత్రం ఉపయోగం పడటం లేదని , ఇదే విషయాన్ని రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా కూడా తెలియజేయడం జరిగింద న్నారు. ప్రత్తిపాడు నియోజవర్గంలో సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి కాలువల అభివృద్ధికి , ఏలేరు కాలువకి తూములు ఏర్పాటు చేసుకోవడానికి చర్యలు తీసుకోవాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు. మా ప్రాంత రైతులు ధైర్యంగా ఏడాది పొడవునా పంటలు పండించుకునే విధంగా వారికి సాగునీరు ఇచ్చి వారి రుణం తీర్చుకోవాలని అనుకుంటు న్నాను అని అందుకు సహకరించాలని ఎమ్మెల్యే సత్య ప్రభ కోరగా మంత్రి రామానాయుడు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరిస్తానని, ప్రత్తిపాడు నియోజవర్గంలో ప్రాజెక్టులు అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారని ఆమె తెలిపారు.అంతేకాకుండా రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా. దాల్వా పంటకు సాగునీరు అందించవలసిందిగా అధికారులను తక్షణమే ఆదేశించారు. ఎమ్మెల్యే ఈ సందర్భంగామంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి తో పాటు ప్రత్తిపాడు నియోజకవర్గ ఎన్ డి ఏ శ్రేణులు ఉన్నారు.

## కాకినాడ జిల్లా కలెక్టర్ కి అప్పన్నపాలెం గ్రామస్తుల ఆవేదనతో కూడిన ఫిర్యాదు విన్నపము.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.

కాకినాడ జిల్లా కలెక్టర్ వారి దివ్య సముఖమునకు ఏలేశ్వరం మండలం.అప్పనపాలెం మరియు అప్పనపాలెం దిబ్బల గ్రామకాపురస్తులు వ్రాసుకుంటున్నఫిర్యాదు విన్నపములుఅయ్యా ఏలేశ్వరం గ్రామం నకు అప్పన్నపాలెం గ్రామమునకు మధ్యలో ఏలేరు నది ప్రవహించుచున్నది.ఏలేరు నదిపై ఉన్న వంతెన గత ఐదు సంవత్సరములుగా వరదల కారణంగా పూర్తిగా దెబ్బతిని ఉన్నది. వాహనముల రాకపోకలు గత ఐదు సంవత్సరములుగా నిలిచి పోయినవి.చిన్న చిన్న మరమ్మత్తులు మేము చేసుకుని పాదచారులకు మరియు ద్విచక్ర వాహనములకు అనువుగా ఉండేట్లుగా రాకపోకలు సాగిస్తూ ఎంతో ఇబ్బంది పడుతున్నాము.దీని కారణంగా దాదాపు పది పన్నెండు కిలోమీటర్లు చుట్టూ తిరిగి రావాల్సి వస్తున్నది.మా జీవనోపాధి ఈ కారణంగా ఎంతో అసౌకర్యానికి గురి అయినది. గత 2024 జూన్ మాసంలో వచ్చిన వరదల కారణంగా వంతెన పూర్తిగా దెబ్బతిని నడకదారి కూడా చాలా రోజులు ఆగిపోయినది.ఇప్పుడు కొన్ని మరమ్మత్తులతో నడకదారి పునరుద్ధరణ చేసినా వంతెన పూర్తిగా దెబ్బ తినడం చేత అత్యంత ప్రమాద భరితంగా ఉన్నది ..ఇప్పటికే దాదాపు 100 మంది క్షతగాత్రుల పాలైనారు.అయినను మాకు ఈ వంతెన ఉపయోగించడం మా జీవనోపాధి కొరకై తప్పనిసరి మరీ ముఖ్యంగా మరికొద్ది రోజులలో జరుగు శివరాత్రి



ఉత్సవాలకు వేలాదిమంది పుణ్యస్నానములు ఆచరించుటకు వచ్చెదరు. అప్పుడు ఇది మరింత ప్రమాదకరంగా మారుటకు అవకాశం ఉన్నది.కావున ఏలిన వారు తక్షణమే స్పందించి తగు మరమ్మత్తులు చేపట్టి కనీసం నడకదారి మరియు ద్విచక్ర వాహనములకు ఇబ్బందిలేకుండా తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి వలసినదిగా కోరి ప్రార్థించడమైనది . తాత్కాలిక మరమ్మత్తుల విషయమై ఇప్పటికే ఏలేశ్వరం మున్సిపల్ కమిషనర్ గార్కి తెలియపరిచినాము. వారు స్పందించి ఇంజనీరింగ్ సిబ్బందిని పంపి క్వారీ నుండి వచ్చే మట్టిని ,బూడిదను వేసి తదనగుణంగా మరమ్మత్తులు చేసి దారిని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చినారు గానీ అమలు పరచలేదు. తాత్కాలిక మరమ్మత్తులు జరిపిన తర్వాత త్రిచక్ర మరియు నాలుగు చక్రాల వాహనములను వంతెన పై నుండి వెళ్లకుండా నిషేధిస్తే ఈ మరమ్మత్తులు ప్రస్తుతానికి ఉపయోగపడే అవకాశం ఉంది. అంతేకాకుండా శాశ్వతంగా ఈ వంతెన పునర్నిర్మాణము కొరకై ప్రభుత్వం వారికి తెలియపరచి ఈ సమస్యను తక్షణమే పరిష్కరించవలసిన జాబితాలో ఉంచవలసినదిగా కోరి ప్రార్థిస్తూ అప్పన్నపాలెం మరియు అప్పన పాలెం దిబ్బల గ్రామ ప్రజలు

## శ్రీ రావులమ్మ అమ్మవారి ఆలయం వద్ద మహా అన్న సమారాధన 6000 మంది హాజరు

### జ్యోతుల నవీన్, గండి బాబ్జి, తుమ్మలపల్లి రమేష్ హాజరై అన్న ప్రసాదం స్వీకరణ

ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట గ్రామ దేవత శ్రీ రావులమ్మ అమ్మవారి ఆలయం వద్ద మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి, జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరై అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త జీను మణిబాబు మాట్లాడుతూ జగ్గంపేట గ్రామదేవత, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి మా ఇంటి ఇలవేల్పు రావులమ్మ అమ్మవారి జాతర కనుమ రోజున ప్రారంభమై పద్మనాభ నగర్, మర్రి మొక్క వీధి, శెట్టి బలిజిపేట, ప్రజా రైతు



కూలీ సంఘం పల్లపు వీధి వారు ప్రతివారం నిర్వహించిన రావులమ్మ తల్లి సంబరాలు వంగియంటంతో బుధవారం మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించామని ఈ అన్నసమారాధనలో 6000 మంది హాజరై అన్న ప్రసాదం స్వీకరించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, జీను వెంకట్రావు, జీను రాంబాబు, జీను సోంబాబు, దేవరపల్లి మూర్తి, అడబాల ఆంజనేయులు, గెడ్డమూరి బాబ్జి, పిలా మహేష్, నేదురి గణేష్, రాయి సాయి, కోడూరి రమేష్, కొండ్రోతు శ్రీను, బండారు నాని, ముక్కాపాలు బాబు, నాండ్ల చిరంజీవి, పలివెల యేసు రాజు, జీను సత్తిబాబు, పత్రి భీమేశ్వరరావు పాల్గొన్నారు.

## అన్నా ను మర్యాదపూర్వకంగా కలిసిన తమ్మినేని వెంకట నారాయణ రెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం టౌన్ స్థానిక జవహర్ నగర్ కాలనీ నందు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మార్కాపురం నియోజకవర్గం వైసీపీ పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షుడిగా నియమించి నందున గిద్దలూరు మాజి. శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గం వైసీపీ ఇంఛార్జి అన్నా వెంకట రాంబాబు ని మర్యాద పూర్వకంగా కలసి బుకే,దుశ్శాలువ సత్కరించిన తమ్మినేని వెంకట నారాయణ రెడ్డి . ఈ కార్యక్రమంలో జడ్పీటిసి బాపన్ రెడ్డి ఎంపీపీ బండికృష్ణారెడ్డి ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డిముఖ్యనాయకులుపాల్గొన్నారు. తమ్మినేని వెంకట నారాయణ రెడ్డిమాట్లాడుతూ నా మీద పెట్టినబాధ్యతనుతూచాతప్పకుండ నెరవేరుస్తానని తెలియజేయడం జరిగింది.

## ఈ బడ్జెట్ అన్ని వర్గాల వారికి సంతృప్తినిచ్చింది

### సామాజిక సేవా కార్యకర్త పొట్టి సుబ్బారావు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆంధ్రప్రదేశ్ బీజేపీ మార్కాపురం నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి సామాజిక సేవా కార్యకర్త మరియు పొట్టి శ్రీరాములు వారసులుపొట్టి వెంకటసుబ్బారావు సంతోషం వ్యక్తం చేశారు. ఈమేరకు బడ్జెట్ అనంతరం విలేఖరులతో మాట్లాడిన పొట్టి సుబ్బారావు ఈ బడ్జెట్ పేదలు, సామాన్యుల్లో విశ్వాసం నింపింది. ముఖ్యంగా వేతన జీవులకు కేంద్ర ప్రభుత్వం. భారీఊరటకల్పించిందన్న ఆయన రూ. 12 లక్షల వరకు ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇటువంటి సాహసం చేయలేదని.. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ , ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. అలాగే క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల కోసం ఉపయోగించే ఔషధాలపై పన్ను మినహాయింపు ఇవ్వడం కూడా గొప్ప విషయం అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించారన్నారు. ఈసందర్భంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, జాతీయ రహదారుల అభివృద్ధి, విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం బడ్జెట్ లో కేటాయించడం ద్వారా ఏపీ అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని తెలిపారు. . మరోవైపు అన్ని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలకు బ్రాడ్ బ్యాండ్ సదుపాయం కల్పించి. విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించేందుకు కృషి చేపట్టడం మోదీ విజన్ కు నిదర్శనం అని సామాజిక సేవా కార్యకర్త మరియు పొట్టి శ్రీరాములు వారసులు పొట్టి సుబ్బారావు అన్నారు

## మిరప పంటలో రైతులకు శిక్షణ కార్యక్రమం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండల పరిధిలోని పెద్ద యాచవరం గ్రామంలోనిఎస్సీ. రైతులకు మిరప పంటపై శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఉద్యాన నిపుణులు సిద్దేశ్వర రెడ్డిమిరప పంటలో వివిధ రకాల సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి వివరిస్తూ ప్రధానంగా మిరప. పంటనుఆశించిన నష్టపరుస్తున్న నల్ల తామర పురుగు యొక్క నివారణ పద్ధతులలో భాగంగా వేసవిలో లోతు దిక్కులు చేసుకోవడం, ఆఖరి దుక్కిలో ఒక ఎకరానికి 200 కేజీల వేప పిట్టును వేసుకోవడం , మిరప నారు నాటడానికి వారం రోజుల ముందుగా జొన్న లేదా మొక్కజొన్న పంటను రెండు లేదా మూడు వరుసలలో రక్షక పంటగా వేసుకోవాలి, ప్రధాన పొలంలో మిరప పంటను ,జొన్న లేదా మొక్కజొన్న మరియు బొబ్బర్ల పంటను 10:3: 1 వరుసల నిష్పత్తిలో నాటుకున్నట్లయితే మిత్ర పురుగుల యొక్క ఉధృతి పెరగడం వలన నల్ల తామర పురుగుల యొక్క ఉధృతి తగ్గుతుంది, మిరప నారు నాటిన వెంటనే నీలం రంగు మరియు తెలుపు రంగు జిగురు అట్టలను ఎకరానికి 40 చొప్పున అమర్చుకోవాలి, మిరప పంట నాటిన తర్వాత ప్రతి 15 రోజులకు ఒకసారి తప్పనిసరిగా వేప మందును ఒక లీటరు నీటికి 1 మి.లీ కలిపి పిచికారి చేసుకోవాలి, అదేవిధంగా జీవ నియంత్రణ కారకాలైన బవేరియా బాసియాన ను ఒక లీటరు నీటికి 5 మి. లీ కలిపి పిచికారి చేసుకోవాలి, నల్ల తామర పురుగు యొక్క కోశస్త దశలు నేలలో మరియు క్రింద పడిన ఆకులలో వుంటాయి కాబట్టి తప్పనిసరిగా సాల్ల మధ్య అంతర సేద్యం చేసుకున్నట్లైతే కోశస్త దశలు ఎండ తగిలి చనిపోతాయి అని ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యాన అధికారి డి. రమేష్ విహెచ్ఎ (ఉద్యాన సహాయకురాలు గుమ్మ.జయంతి, రైతులు పాల్గొన్నారు,

## గీత కులాల వారికి ప్రభుత్వ నూతన మద్యం దుకాణాల దరఖాస్తుకు గడువు పెంపు



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం గీత కులాల వారికి ప్రభుత్వ నూతన మద్యం దుకాణాలు కోసం దరఖాస్తు గడువును ఈనెల 5 వ తేదీ వరకు ఉండగా ప్రస్తుతం దరఖాస్తు స్వీకరణ ఈనెల 8 వ తేదీ వరకు పెంచినట్లు మార్కాపురం ఎక్సయిజ్ & ప్రొహిబిషన్ సీఐ వెంకటరెడ్డి బుధవారం న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత కులాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలసి కృతజ్ఞతలు తెలియజేసిన పత్తి రవి చంద్ర

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఇటీవల రాష్ట్ర పోలింగ్ బూత్ కార్య దర్శిగా నియమించిన సందర్భంగా ఈరోజు తాడేపల్లి లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ కార్యా లయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్జ గన్మో హన్రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియ జేసిన పత్తి రవి చంద్ర. ఈ సంద ర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ పటిష్టతకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

## మహాప్రస్థానానికి ఆర్థిక సాయం అందించిన పెరుమాళ్ళకు కృతజ్ఞతలు తెలిపిన కశ్శెట్టి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మహాప్రస్థానం అభివృద్ధికి 61127/- రూపాయలు ఆర్థికసహాయం అందించిన పెరుమాళ్ళ బాలమోహన రావుతర్లుపాడు లో గల హిందూ స్మశాన అభివృద్ధికి అడిగిన వెంటనే పెరుమాళ్ళ బాలమోహన్ రావు 61127/- రూపాలు సహాయాన్ని అందించారాని హిందూ స్మశానం ను అభివృద్ధి చేస్తున్న కశెట్టి జగన్ బాబు తెలిపారు వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## ప్రతి శనివారం ప్రజా దర్బార్ నిర్వహిస్తాం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి వెల్లడి

### మున్సిపల్ కార్మికులకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్ లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,నిన్న జరిగిన రథసప్తమివేడుకలుమునుపెన్నడూ లేని విధంగా దిగ్విజయం చేశారని అన్నారు. ముఖ్యంగా వేడుకల్లో వేలాదిమంది ప్రజలు పాల్గొన్నా మున్సిపల్ సిబ్బంది కష్టించి పని చేసి లేకుండా రోడ్లను శుభ్రంగా ఉంచారని రాత్రి 12 గంటల వరకు కష్టపడుతూనే ఉన్నారని వారి శ్రమను అభినందించారు. పోలీస్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండి ఎవరికి ఏ ఇబ్బంది రాకుండా చేశారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా మార్కాపురం పట్టణంలో ఏ వేడుకలు జరిగిన ఇదేవిధంగా దిగ్విజయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే ప్రతి శనివారం మార్కాపురం పట్టణంలో, వివిధ మండల కార్యాలయాలలో ప్రజా దర్బార్ నిర్వహిస్తామని ఈ ప్రజా దర్బార్లో అధికారులు నాయకులు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు




ఎక్కడికక్కడే పరిష్కరిస్తారని అన్నారు. త్వరలోనే మార్కాపురం పట్టణంలో ఎటువంటి నీటి సమస్య లేకుండా చేస్తామని దీనికి రెండు మూడు రోజుల్లోటెండర్లు కూడా ఆహ్వానిస్తున్నామని.( ప్రజలందరూ నిశ్చింతగా ఉండాలని అన్నారు. త్వరలోనే మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పడుతుందని గౌరవ మున్సిపల్ శాఖ మాత్యులు నిన్న తెలియజేశారని త్వరలోనే ప్రత్యేక జిల్లా కూడా సహకారం అవుతుందని అన్నారు. వచ్చే బడ్జెట్లో వెలిగొండ ప్రాజెక్టుకు రెండు వేల కోట్లు కేటాయించాలని అది నాయకులను, అధికారులను కోరుతామని వచ్చే మూడేళ్లలో వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ఆయకట్టుకు మీరు అందిస్తామని అన్న ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం: ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం

### ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్సీ భూమిరెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సాధించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవా ణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒకటి ఒకటి నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు పెన్షన్ పెంచడం, ఉచిత గ్యాస్



అందించ డం, రైతులకు 90% తో డ్రిప్పు పరికరాలు ఇవ్వడం కూడా జరుగుతుందన్నారు. తొందర్లో ఉచిత బస్సు ప్రయాణం , నిరుద్యోగ భృతి, ఇచ్చిన హామీల న్నింటినీ నెరవేర్చడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న పనులను కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగ , కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### - సిఎస్ విజయానంద్ ని కలిసిన ఏఐటియుసి విద్యుత్ కార్మిక సంఘం నాయకులు

ప్రజాభూమి పోరుమామిళ్ల:

రాష్ట్రంలోని విద్యుత్తు ఉత్పత్తి , పంపిణీ , సరఫరా లలో పనిచేస్తున్న ఉద్యోగుల, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బి రామలింగారెడ్డి ప్రధాన కార్యదర్శి పొన్న శివయ్య,లు కోరారు బుధవారం విజయవాడలోని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ని వారి క్యాంపు కార్యాలయంలో కలసి వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ రంగంలో 30 వేల పైచిలుకు ఒప్పంద ప్రతిపాదికన కార్మికులు పనిచేస్తున్నారని వారికి ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులరైజేషన్ చేయాలని పిఆర్సి అరియర్స్ ఇవ్వాలని గ్రామ వార్డు సచివాలయాలలో పనిచేస్తున్న ఎనర్జీ అసిస్టెంట్లకు ప్రొబేషన్ డిక్లరేషన్ చేయాలని , ఎలక్ట్రిసిటీ బోర్డు సర్వీస్ రూల్స్ అమలు చేయాలని , విద్యుత్ ఉద్యోగులకు ఈపీఎఫ్ నుండి జిపిఎఫ్ గా మార్పు చేసి పాత విధానంలో పెన్షన్ అమలు చేయాలనివిద్యుత్ ఉద్యోగులకు నగదురహిత అపరిమిత ఆరోగ్య పాలసీని



తీసుకు రావాలని కోరారుప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ మాట్లాడుతూ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికుల సమస్యలు అన్నింటి పైన అవగాహన ఉందని ఒక్కొక్కటిగా పరిష్కారం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎపి ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె. బ్రహ్మానందరెడ్డి,ఏపీ గ్రామ వార్డు ఎనర్జీ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే మల్లికార్జున రెడ్డి, ఎపి ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ సాక శ్రీనివాస శేఖర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ ఏసోబు వైస్ ప్రెసిడెంట్ ఎం గంగాధర్ పాల్గొన్నారు.

## నల్ల నాలుగు లేబర్ కోడలు వెంటనే ఎత్తివేయాలి

### నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంబానీ ఆదాని బడ్జెట్ సిఐటియు

ప్రజాభూమి పోరుమామిళ్ల:

పోరుమామిళ్లలోని అంబేద్కర్ విగ్రహం ముందు సిఐటియు ఆధ్వర్యంలోనాలుగు నల్ల లేబర్ కోడ్ల ఎత్తివేయాలని ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ .భైరవ ప్రసాద్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలము నాటి 44 చట్టాలను దుర్మార్గంగా దుశ్యాసునుడిగా బిజెపి పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమిత్ షాలు నాలుగు కోడ్ లుగా మార్చి కార్మికుల పైన ఉక్కుపాది మోపడం సిఐటియు ఖండిస్తుంది అని వారన్నారు కార్మికులకు కనీస వేతనాలు చెల్లించలేని ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని వారన్నారు లక్షలాది మంది వేలాదిమంది ఇతర రాష్ట్రాలు ఇతర దేశాలు వలసలు వెళ్లిపోతూ కార్మికులు అవస్థలు పడుతుంటే వారి చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి కాళ్లు చేతులకు బేడీలు వేసిన విధంగా ఉందని వారు ఆవేదన వ్యక్తపరిచారు వెంటనే వ్యవసాయ కార్మిక నల్ల చట్టాలను ఉపసంహరించుకొని కార్మికులలేబర్ 44 కోడ్ లను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంబానీ ఆదాన్ని కార్పొరేటర్ కోసమే అన్నట్టుగా ఉంది అని వారు అన్నారు గతంలో పోల్చుకుంటే మన బడ్జెట్ సైజు ఐదు శాతానికి పెరిగిందని ప్రతి పద్దుకు ఐదు శాతం కేటాయింపులు పెరిగితే పోయినసారి కేటాయింపులతో సమానంగా ఉంటుంది అని ఉత్పత్తి వర్గాలైన గ్రామీణ ప్రాంతంలోని రైతులు వ్యవసాయ కార్మికులు పట్టణ ప్రాంతంలోని అసంఘటిత కార్మికులు, కార్మికులు, సామాజికంగా దళితులు, గిరిజనులు




,మైనార్టీలు ,ఓ బి సి లు, మహిళలకు కేటాయింపు ఎలా ఉందనేది చూడాలని వారన్నారు వారిని అడ్రస్ చేయకుండా ఎన్ని కేటాయింపులు చేసినా నిరుపేయంగా ఉంటుందని ఎంత గొప్ప పదాలు ఉపయోగించిన ప్రయోజనం లేదని వారన్నారు

ఉపాధిహామికి గత బడ్జెట్లో 86 వేల కోట్లు ఇచ్చారని సవరించి దాంట్లో 86 వేల కోట్లేననీ ఇప్పుడు కూడా 86 కోట్ల రూపాయలే అనీ ఐదు శాతం పెంచాలంటే సుమారు 90 వేల కోట్లు ఇవ్వాలినీ, ఉపాధి హామీ చట్టడానికి కనీసం 2.5 లక్షల కోట్లు కేటాయిస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు తగ్గుతాయని కొనుగోలు శక్తి పెరుగుతుందని ఉపాధి హామీ అంటే ఏమిటి అని మోడీ దృష్టిలో ఉపాధి అంటే అంబానీ, ఆదానీ, కార్పొరేట్లకుఉపాది కల్పించడం అని అర్థమని వారు ఎద్దేవ చేశా దేశంలో 65 శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతంలో ఉన్నారని పోయిన సంవత్సరం గ్రామాలకు 2.0 లక్షల కోట్లు కేటాయించిందని ఖర్చు పెట్టిందని ఇప్పుడు 1 90 లక్షల కోట్ల రూపాయలే అంటే 75 వేల కోట్లను గ్రామాలు అభివృద్ధికి ఖర్చు పెట్టలేదని పార్లమెంట్ సాక్షిగా మోడీ సర్కార్ తెగించి చెప్పేయడం దుర్మార్గమన్నారు కేంద్ర ప్రభుత్వం దేశం మొత్తానికి దుర్మార్గంగా అన్యాయం చేసిందని రాష్ట్ర విభజన సమయంలో కొన్ని హామీలు ఇచ్చారని అమరావతి కోసం లోన్లు తెచ్చుకోమని చెప్పారని పోలవరంలో కాంట్రాక్టులకు ఆగిపోయిన బిల్లును గుర్తిస్తున్నారు అని తప్ప నిర్వాసితుల గురించి పట్టించుకోవడం లేదు అని భూములు ఉపాధి కోల్పోయిన గిరిజనులను గురించి మాట్లాడటం లేదని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఇవ్వాల్సిన దానికీ నిధులు ఏవి అనీ, వెనుకబడ్డ ప్రాంతాలకు నిధులు కేటాయిస్తామన్నారు కానీ వాటికి బడ్జెట్లో నిధులు చూపలేదని వారన్నారు నిర్మల సీతారామన్ తెలుగింటి కోడలు అనీ,ఆమె గురజాడ మాటల్ని ఆటంకిస్తూ ప్రసంగాన్ని ప్రారంభించడం చాలా బాధాకరమని తిండి కలిగితే కండ కలగదోయ్, కండ కలవాడే మనిషోయ్ అన్నాడు గురజాడ తిండేది?కండేదీ? ఈ బడ్జెట్ ఆకలి చావాలని పెంచే బడ్జెట్ నిరుద్యోగాన్ని పెంచే బడ్జెట్ కొనుగోలు శక్తి లేని తగ్గించే బడ్జెట్ అసమానతలను పెంచే బడ్జెట్ వలసలనూ పెంచే బడ్జెట్ కార్పొరేట్లకు తయారు చేస్తే ఆర్ఎస్ఎస్ డైరెక్షన్లో పార్లమెంటులో చదివిన బడ్జెట్ ఇది అని వారన్నారు అందుకే దేశవ్యాప్తంగా బడ్జెట్ కాపీలను దహనం చేశామని కార్మిక సంఘాలు రైతు సంఘాలు సిఐటియూ ఆధ్వర్యంలో నిరసనలు పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా చేపట్టడంలో భాగంగా పోరుమామిళ్లలో కూడా వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు చిన్నయ్య రామయ్య బాలు, భాష, జమాల్ రైతు సంఘం నాయకులు దుర్గయ్య హంద్రయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఓబులయ్య మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు గౌసియాభేగం మహిళా మండల నాయకురాలు లూర్థుమేరి బీబి ఓబులమ్మ మున్ని లచ్చుమ్మ వెంకట లచ్చుమ్మ వెంకటసుబ్బమ్మ కెవిపిఎస్ మండల నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## లార్వాను తినే చేపలను కాలవలో వదిలిన ఆరోగ్య సిబ్బంది

ప్రజా భూమి ముద్దనూరు

స్థానిక ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో మలేరియా నివారణ అధికారులు లార్వా ను నాశనం చేసే చేపలను వదిలారు. స్థానిక ఆరోగ్య పరిధిలో ఉన్న 6 వార్డు సమీపంలో పయనిస్తున్న మురుగు కాలవలో మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మయ్య గంబుజీయ చేపలనుబుధవారం వదిలారు. వదిన ఆరోగ్య సిబ్బందిముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని ముద్దనూరు. 1సచివాలయం నందలి 6వ వార్డ్ లోని నీరు నిల్వ ఉన్న పెద్దకాలువలో గంబుజియా చేపలు మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ లక్షుమయ్య వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం వదిలిగంబుజియా చేపలు లార్వాను తినడం వలన మలేరియా, డెంగు, చిక్కున్ గున్య లాంటి జబ్బులు ప్రబలకుండా ఉంటుందని ఆయన అన్నారు. ప్రజలు నీరు నిల్వ ఉండుట వలన తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నట్లు ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. కావున ఈ విషయం మండలఅభివృద్ధి అధికారి దృష్టికి తీసుక వెళ్తామని మండలఆరోగ్య విస్తరణ అధికారి



శ్రీనివాసరెడ్డి ప్రజలకు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత మీఇంటిపరిసరాలు శుభ్రం గా ఉంచుకోవాలని శ్రీనివాసరెడ్డి తెలిపారు.. ఈ కార్యక్రమం లో మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్షుమయ్య తో పాటు ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకులు రామారావు, ల్యాబ్ టెక్నీషియన్ జాసన్, వైద్య సిబ్బంది ఇందిరమ్మ, ఓబులేష్, ఆశాకార్య కర్త భారతి, కంటింజెంట్ వర్కర్ పెద్దక్క,6వ వార్డ్ ప్రజ లు పాల్గొన్నారు

## బండలాగుడు పోటీలు ప్రారంభించిన టిడిపి ఇన్చార్జ్



ప్రజా భూమి ఒంటిమిట్ట:

నందలూరు మండలం కుంపిణీపురం గ్రామంలో జరుగుతున్న శ్రీ శ్రీ భోగాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో గ్రామస్తుల ఆహ్వానం మేరకు బుధవారం నాడు రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామస్తులు ఏర్పాటుచేసిన బండలాగుడు కార్యక్రమాన్ని రిబ్బన్ కటింగ్ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, రైతులు, పలువురు కూటమి నాయకులు భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల్లో ఉషాకిరణ్ విద్యార్థినికీ ప్రథమ బహుమతి

ప్రజాభూమి, వేంపల్లె



మండల స్థాయి వ్యాసరచన పోటీల్లో స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థినికీ ప్రథమ బహుమతి సాధించింది. బుధవారం జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా స్థానిక విద్యా వనరుల కేంద్రంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని పివి ఉష ఈ పోటీల్లో ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి వెల్లడించారు. అలాగే పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ కె.మంగేశ్వర రావు చేతుల మీదుగా విధ్యార్థినికీ జ్ఞాపిక, ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ స్టాలిన్, పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, పశు వైద్యులు డాక్టర్ సాదీక్ బాషా, జంతు సంక్షేమ సంఘం సభ్యులు గోవర్ధన్, సుమన్ పాల్గొన్నారు.

## పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలి


ప్రజాభూమి, ప్రొద్దుటూరు



పట్టణంలో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని కమిషనర్ మల్లికార్జున తెలిపారు. బుధవారం ఆయన పట్టణ పర్యటనలో భాగంగా బాలాజీ నగర్ -1 మోటు వద్దనున్న చెత్త పాయింట్ ను పారిశుధ్య కార్మికులచే శుభ్రం చేయించారు. అలాగే రామేశ్వరం రోడ్డు లోని డివైడర్స్ నందు ఉన్న చెట్లు లకు నీరు పట్టే పనులను పర్యవేక్షించారు. మిట్టమడ్డి నందు ఉన్న చెత్త పాయింటును తొలగించ వలసినదిగా అక్కడి ప్రజలు తెలపగా అక్కడ ఉన్న పాయింట్ వద్ద చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయవలసిందిగా సంబంధించిన శానిటేషన్ విభాగం వారికి ఆదేశాలు జరి చేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు ఎం గోవిందు రెడ్డి, ఎస్ నూర్ భాషా పాల్గొన్నారు.

## అమ్మవారిశాలలో రెండు రోజుల పాటు ప్రవచనాలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



స్థానిక మెయిన్ బజార్ లోని అమ్మవారిశాలలో మహా సహస్రావధాని, పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు కుమారుడైన గరికపాటి గురజాడ తో ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహిస్తున్నామని ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు బుశెట్టి రామ్మోహన్ రావు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శతకపద్య మకరందము, శ్రీకాళహస్తీశ్వర శతకం, శ్రీ దాశరథి శతకం శతక పద్యపరమార్థాలు వాటిని నేటి ఆధునిక జీవనానికి ఎలా అన్వయం చేసుకోవాలనే విషయాలపై ఈనెల 8వ తేదీ శనివారం, 9వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రవచనాలు నిర్వహిస్తున్నామని వివరించారు. కావున ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సాయంత్రం 6 గంటలకు ప్రవచనాలు గురజాడ అందిస్తారని తెలిపారు. కావున ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యం చేత చికిత్స పొందుతు మరణించగ అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహాన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి బుధవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, సభ్యులు అహమద్ హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ బాలు, కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు, శ్రీరామ్, ప్రసన్న కుమార్, రమేష్, కిరణ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆరోగ్యం పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించా రు. కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా డా.శరణ్య రెడ్డి (గైనకాలజిస్ట్) హాజరై ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై విద్యార్థినిల తో చర్చించారు. రక్తహీనత సమస్యలు రుతు సమస్యలపై అవగాహన కల్పించారు. మహిళలు ప్రస్తుతం కుటుంబ నిర్వహణలో తమ ఆరోగ్యాల ను నిర్లక్ష్యపరచుకోకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త వహించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సి పల్ మాట్లాడుతూ కళాశాల సమయంలో విద్యార్థిని లకు అనారోగ్య సమస్యలు ఉత్పన్నమైనప్పుడు కళాశాల ఉమెన్ సెల్ ద్వారా తగిన జాగ్రత్తలు తీసుకొని,డాక్టర్ ను సంప్రదించి తగిన నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. తదుపరి సంక్రాంతి సంబరాల సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు,వంటలు పోటీలకు బహుమతు లు కొరకై ఆర్థిక సహాయం చేసిన ఎస్.బి.ఎస్ గార్మెంట్స్,షూమార్ట్, పబ్బతి టెక్స్ టైల్స్ వారి ఆధ్వర్యంలో డా.శరణ్య రెడ్డి, మా ఊరి సినిమా ప్రొడ్యూసర్ మంజునాథరెడ్డి, ఫిల్మ్ మేకర్ హరి గెలుపొందిన విద్యార్థినీలకు బహుమతులను అంద జేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల పిఆర్ఓ డా.సి. బాల నారాయణ, ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్. కె.విజయలక్ష్మి, డా.రాధిక, డా.రమీజా, హేమావతి, లిఖిత,వాణి,ఆనందరావు,ప్రశాంతి,సువర్ణ,శిరీష,అధ్యాపక,అధ్యాపకేతర బృందం , విద్యార్థినులు పాల్గొన్నారు.



## బాల్యం ఆరంభదశ సంరక్షణ..విద్యపై అవగాహన

**- ప్రతినెల 5న అంగన్వాడీ కేంద్రాల్లో ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డే నిర్వహించాలి**
**- ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత**

ప్రజాభూమి, వేంపల్లె



బాల్యం ఆరంభదశ సంరక్షణ, విద్యపై వేంపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత, పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. బుధవారం మండలంలోని వివిధ అంగన్వాడీ కేంద్రాల్లో ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డే నిర్వహించారు. సిడిపిఓ మాట్లాడుతూ బిడ్డకు 6 సంవత్సరాలు వచ్చేసరికి మెదడు అభివృద్ధి 90 మేర అభివృద్ధి చెందుతుందన్నారు. ఆ సమయంలో బిడ్డ శారీరక ఎదుగుదల చాలా ప్రాముఖ్యత వహిస్తుంద న్నారు. 0-6 ఏళ్లు గల పిల్లల దశను బాల్య ఆరంభ దశగా గుర్తిస్తామని, పెరుగుదల పర్యవేక్షణను ప్రతినెల బరువు, ఎత్తును తీయడం ద్వారా తెలుస్తుందన్నారు. వయసుకు తగిన బరువు, ఎత్తు..అలాగే ఎత్తుకు తగిన బరువు ఉంటే బిడ్డ శారీరక, మానసిక అభివృద్ధిని అంచనా వేయవచ్చన్నారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా బిడ్డ బరువు, ఎత్తు తీయించి, పెరుగుదల దశను ప్రతి తల్లి తెలుసుకోవాలని సూచించారు. బిడ్డ పెరుగుదల, పోషణ పర్యవేక్షణ పట్ల తల్లి జాగ్రత్త వహించాలని కోరారు. అంతేకాకుండా ప్రభుత్వం ద్వారా అందే పోషక పదార్థాలు తప్పకుండా పిల్లలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వర్ణలత, అంగన్వాడీ కార్యకర్త శైలజ, ఆశా కార్యకర్తలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## రేషన్ గౌడన్ ని జాయింట్ కలెక్టర్ తనిఖీ- సంబంధిత రికార్డులు పరిశీలన

**- లబ్ధిదారులకు సక్రమంగా రేషన్ పంపిణీ చేయండి**
**- అధికారులకు జేసీ అదితి సింగ్ ఆదేశం**

ప్రజాభూమి, వేంపల్లె



మండల కేంద్రమైన వేంపల్లెలోని రేషన్ గౌడన్ ని జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తనిఖీ చేశారు. బుధవారం స్థానిక తహసీల్దార్ హరినాధ్ రెడ్డి, సివిల్ సప్లయ్ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహసీల్దార్ సుధీర్ లతో కలిసి పలు రికార్డులను జేసీ పరిశీలించారు. అలాగే సంబంధిత వివరాలను గౌడన్ల డీటీ శివప్రసాద్ని అడిగి తెలుసుకు న్నారు. అనంతరం పౌరసరఫరాలకు సంబంధించి నిర్లక్ష్యం వహించకుండా లబ్ధిదారులకు సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. అనంతరంచింతలమడుగుపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, ప్రభుత్వం ద్వారా అందుతున్న బియ్యం సక్రమంగా సరఫరా అవుతుందా అని హెచ్ఎం ని అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామ ఎత్తిపోతల పథకం పైప్ లైన్ పనులు ఐరన్ పైపులుతో ఏర్పాటు చేయాలి

ప్రజా భూమి ఒంటిమిట్ట:



సోమశిల వెనుక జలాలను ఒంటిమిట్ట చెరువుకు నీటిని అందించాలని- మంత్రి సత్య కుమార్ కి వినతి పత్రం అందజేసిన ఒంటిమిట్ట బిజెపి మండల అధ్యక్షుడు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు ఒంటిమిట్ట చెరువు చైర్మన్ పాటూరి గంగిరెడ్డి, మాజీ బీజేపీ అధ్యక్షుడు శివరాజు బాలరాజు తిరుపతి జిల్లా పద్మావతి విశ్రాంతి గృహం నందు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ను కలిసి ప్రతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా రుద్రరాజు భాను ప్రకాశరాజు మాట్లాడుతూ ఒంటిమిట్ట కోదండ రామస్వామి యొక్క విశిష్టతను వారికి మంత్రికి వివరించారు ఒంటిమిట్ట చెరువుకు సంబంధించి గతంలో శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా సోమశిల బ్యాక్ వాటర్ నుంచి నీరును అందించేందుకు పైప్ లైన్ వేయడం జరిగిందని. ఈ పైపులైను సిమెంట్ పైపుల నిర్మించడం వలన ఎత్తిపోతల పథకం ద్వారా వచ్చే నేటి వేగానికి పైపులు తట్టుకోలేక పగిలిపోతున్నాయని వారికి వివరించారు. సిమెంటు పైపులైనుల స్థానంలో 300 మీటర్లు మేరకు ఐరన్ పైపులను వేసేలా చూడాలని, సంబంధిత శాఖ మంత్రులకు విన్నవించాలని కోరడం జరిగింది. గత ప్రభుత్వంలో 10 కోట్ల 20 లక్షలు చెరువుకు సంబంధించి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు గవర్నమెంట్ కు ఎస్టిమేషన్ పంపడం జరిగిందన్నారు. ఈ పైపులైను వేయడం వల్ల ఒంటిమిట్ట మండలంలో దాదాపు 1400 ఎకరాలు చెరువు ఆయకట్టు కింద భూములకు మేలు జరుగుతుందని అన్నారు. చెరువుకు నీటిని నింపడం ద్వారా తాగునీరు, సాగునీరు ప్రజలకు అందుతాయన్నారు. చెరువులో నీరు నింపడం ద్వారా శ్రీ కోదండరామ స్వామి ఆలయాన్ని దర్శించుకొనుటకు వచ్చిన భక్తులకు నీటి కొరత ఉండదన్నారు. ఏప్రిల్ నెలలో శ్రీ కోదండ రామాలయం బ్రహ్మోత్సవాలు ఉన్నందువలన ఒంటిమిట్ట చెరువు నింపడం ద్వారా అందులో బోటింగ్ పెట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఆహ్లాదకర వాతావరణం ఏర్పడడం వల్ల స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఉపయోగకరంగా ఉంటదన్నారు. చెరువు నడిబొట్టులో శ్రీ ఆంజనేయ స్వాముల వారి విగ్రహం ఒకటి ప్రతిష్టించడం వల్ల చెరువు పర్యాటక రంగంగా మారి ఒంటిమిట్ట మండల అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. త్వరితగతిన చెరువుకు నీటిని నింపి పర్యాటక రంగంగా మార్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కత్తి జగదీష్, బిజెపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజు నిరసన లో వెటర్నరీ విద్యార్థుల ర్యాలీ

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

మండల పరిధిలోని గోపవరంలో వున్న శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంలో పశువైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు తరగతులను బహిష్కరించి బుధవారం మూడవ రోజు నిరసన వ్యక్తం చేశారు. గత 12 ఏళ్లుగా ఉన్న ఉపకార వేతనం సమస్యను పరిష్కరించాలని సమ్మె నోటీస్ ను కాలేజీ అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ కి సమ్మె నోటీసు అందించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పశువైద్య విద్యార్థులు ఎంబీబీఎస్ విద్యార్థుల్లానే ఐదు సంవత్సరాలు చదువుతామని వారిలానే ఒక సంవత్సరం ఇంటర్న్ షిప్ కి వెళ్తాము కానీ ఎంబీబీఎస్ విద్యార్థులకు ప్రతి సంవత్సరం సైఫండ్ పెంచుతూ 25,000 ఇస్తున్నారు. కానీ గత 12 ఏళ్లుగా పశు వైద్య విద్యార్థులకు మాత్రం కేవలం 7000 మాత్రమే ఇస్తున్నారని విద్యార్థులు ఆవేదనను వ్యక్తపరిచారు. వెటర్నరీ వైద్య విద్యార్థులను ప్రభుత్వం చిన్నచూపు చూడడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయుర్వేదిక్, హోమియోపతి, బీడీఎస్ విద్యార్థులకు సముచిత గౌరవవేతనం ఇస్తున్నారని, తమ పట్ల ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరకరమన్నారు. అలాగే ఎంబీబీఎస్ పీజీ విద్యార్థులకు నెలకు రూ.50వేలు స్టైఫండ్ ఇస్తుంటే, వెటర్నరీ పీజీ విద్యార్థులకు కేవలం రూ.9 వేలు ఇస్తు న్నారని మండిపడ్డారు. ఎంబీబీఎస్ విద్యార్థులకు ఏమాత్రం తక్కువ కానీ పశు వైద్య విద్యార్థులకు కూడా



సరి సమానంగా సైఫండ్ను ఇవ్వాలని సీఎం చంద్రబాబు, డిప్యూటీసీఎం పవన్ కళ్యాణ్,విద్యాశాఖ మంత్రి లోకేష్ ,ని పశుసంవర్ధకశాఖ మంత్రి అచ్చం నాయుడుని వేడుకుంటున్నామని తెలిపారు. రమేష్ రాహుల్ సంజన శివ తరుణ్ యశవర్ధన్ హర్ష కావ్య ఇంద్రారెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సబితమ్మ పులివెందుల గురించి తెలుసుకొని మాట్లాడమ్మా

**పులివెందుల ప్రజలకు సొంత నిధులతో నీళ్లు ఇచ్చిన ఘనత వైయస్ కుటుంబీకులదే**
**నియోజకవర్గంలో ఎక్కడైనా ఒక చెరువు ఉంటే చూపిస్తారావైకాపా నాయకులు**

ప్రజాభూమి, పులివెందుల

మంత్రి సవిత ఆధ్వర్యం లో జరిగినది జిల్లా అభి వృద్ధి సమీక్షా సమావేశమా లో పులివెందులలో నీటి కరువు ఉందని మాట్లాడడం చాలా విడ్డూరం గా ఉందని, పులివెందుల చరిత్ర తెలుసుకొని మంత్రి మాట్లాడాలని, పులివెందుల నియోజక వర్గంలో ఒక్క చెరువు ఎండిపోయినది ఉంటే చూపించగలరా అని మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైస్ చైర్మన్ హాఫీజ్, మాజీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, నూర్ భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రసూల్ ,జే సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ కోడి రమణలు ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా బుధ వారం వైయస్ మనోహర్ రెడ్డి నివాస ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో నీటి ఎద్దడి తలెత్తితే సొంత నిధులతో వైయస్ అవినాష్ రెడ్డి, వైయస్ మదనమోహన్ రెడ్డి, లు 17 ట్యాంకర్లు పెట్టి నీళ్లు తోలించిన ఘనత వారిదే అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో కణం పల్లె వద్ద ఏడు బోర్లు వేసి యుద్ధ ప్రాతిపదికన పైపులేని వేసి పులివెందులకు నీళ్లు అందించిన ఘనత వయసు కుటుంబీకులదే అన్నారు. ఎక్కడైనా గాని అడపదడపా నీటి కష్టాలు ఉంటాయి అలాంటి వాటిని పట్టుకుని భూతద్దంలో చూపించడం తగదన్నారు. 15 ఫైనాన్స్ 55 లక్షలు వచ్చిన డబ్బులను బోర్లు వేసి డబ్బువృధా చేసిన ఘనత కూటమి ప్రభుత్వం దే అన్నారు. పులివెందుల కు ఒక చెడ్డపేరు తెచ్చి రాజకీయంగా లబ్ధి పొందాలనే ఉద్దేశ్యంతో ఎక్కడికి వెళ్ళినా కూడా త్రాగునీరు వచ్చే దుస్థితి లేదని చెప్పడం మీ నీచ రాజకీయాలకు పరాకాష్ట అన్నారు. పులివెందుల కు త్రాగునీరు సౌకర్యం కల్పించే నక్కలపల్లి స్టోరేజ్ ట్యాంక్ నిండుగా నీళ్లు ఉన్నాయని, వాటిని పంపింగ్ చేసే మోటార్ ల మరమ్మతు పనులు చేయడానికి కూడా నిధులు లేకుండా చేసి కాంట్రాక్టర్ లు పనులు చేయాలంటే బిల్లులు ముందుకు పోకుండా చేసి ఇప్పుడు



ప్రజల ముందు డ్రామాలు ఆడుతున్నారు అని వారన్నారు. మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యం లో దాదాపు 50 లక్షల రూపాయల ఆర్థిక సంఘం నిధులతో మోటార్ లు రిపేర్ చేయడానికి క్రొత్త వాటిని ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరు చేయడం జరిగింది అని, అధికారం లో లేకపోయినా మేమే అతి త్వరలో సమస్యకు పరిష్కారం చూపిస్తామని అన్నారు. చేతనైతే ప్రభుత్వం దగ్గర నిధులు తీసుకొచ్చి పులివెందుల అభివృద్ధికి సహకరిం చాల న్నారు. పులివెందుల నియోజకవర్గం సశ్యశ్యామ లంగా ఉందంటే అది కూడా వైఎస్ కుటుం బం చలవే అన్నారు. పులివెందుల నియోజక వర్గంలో చెరువులు, కుంటలు, వాగులు, వంకలు, నీటితో కలకలలాడుతున్నాయన్నారు. రైతులు ఈరోజు రెండు పంటలు పండించుకుంటూ ఆనందంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఖాదర్ భాష, హరి, కనక, తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## జంతు సంరక్షణపై అవగాహన- విధ్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాభూమి, వేంపల్లె

జంతు సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ కె.మంగేశ్వరరావు తెలిపారు. జంతు సంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా జనవరి 27న ఆయా పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా భారత ప్రభుత్వం జనవరి 14 నుంచి 30 వరకు జంతు సంక్షేమ పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విధ్యార్థుల్లో జంతు సంరక్షణపై అవగాహన కల్పించేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ పోటిల్లో ఆయా పాఠశాలల నుంచి 270



మంది విద్యార్థులు పాల్గొన్నట్లు వివరించారు. బుధవారం 6 మంది విద్యార్థులను ఎంపిక చేసి బ ఎ ూ వ ం త ్ ం ల ం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, వైద్యులు డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ సాదీక్ బాషా, ఎంఇఓ స్టాలిన్, రిసోర్స్ పర్సన్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటాపురం రహదారిని విస్తరణ చేయండి.

ప్రజా భూమి ,లేపాక్షి



మండల పరిధిలోని సి వెంకటాపురం రహదారిని బిసల మానేపల్లి గ్రామంలో విస్తరణ చేసి జాతీయ రహదారిపై ప్రమాదాలను నివారించాలని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు అభి ఆధ్వర్యంలో గ్రామస్తులు డిప్యూటీ తహసిల్దార్ కుమారస్వామి రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వెంకటాపురం గ్రామానికి ఇటీవల తారు రోడ్డు వేయడం జరిగిందన్నారు. అయితే బిసలమానేపల్లి గ్రామంలో రహదారి వెడల్పుగా లేకపోవడంతో భారీ వాహనాలు వచ్చేందుకు పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దీనికి తోడు ప్రధాన రహదారి పైకి వాహనాలు వచ్చే సమయంలో రోడ్డుకు ఇరువైపులా వచ్చే వాహనాలు అసలు కనిపించడం లేదన్నారు. దీంతో ఇప్పటికే ప్రమాదాలు జరిగాయని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు బిసలమానేపల్లిలో రహదారిని విస్తరణ చేయడమే ప్రధాన మార్గం అన్నారు. ఇప్పటికైనా జాతీయ రహదారి అధికారులు వెంకటాపురం క్రాస్ లో ఓ సర్కిల్ ని ఏర్పాటు చేసి ఆ ప్రాంతంలో రహదారిని విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాగార్జున ,అశోక్, గంగాధర్ , అశ్వర్థనారాయణ, ప్రకాష్ ,నంజుండప్ప, రఘు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడు స్పీడ్ స్కేటింగ్‌లో సత్తాచాటుకున్న ఆదర్శ స్కూల్ ఆఫ్ లర్నింగ్ విద్యార్థి కౌశిక్

ప్రజాభూమి బ్యూరో, అనంతపురం



అనంతపురం నగరంలో ఆరవ రోడ్డునందు ఆదర్శ స్కూల్ ఆఫ్ లర్నింగ్ స్కూల్లో 3వ తరగతి చదువుతున్న ఎస్ కౌసిక్ తన ప్రతిభతో ఎన్నో పథకాలు గెలుచుకున్నాడు. జనవరి 30 నుండి ఫిబ్రవరి 2వతేదీ వరకు తమిళనాడులో జరిగిన స్పీడ్ స్కేటింగ్ (నేషనల్) జాతీయస్థాయిలో రజత పతకం సాధించాడు. యువజన కాలినిలో నివసిస్తున్న ఎస్ హరినాథ్ ఒక సాధారణ 2 వీలర్ మెకానిక్ జీవనం సాగిస్తున్నాడు. భార్య ఈ మధ్య కాలంలోనే మరణించింది. కౌశిక్ ని పాఠశాల కరస్పాండెంట్ కె రవీంద్రనాథ్ రెడ్డి, డైరెక్టర్ సి భవాని రెడ్డి మరియు పాఠశాల సిబ్బంది పుష్పగుచ్చంతో సత్కరించారు.

## ముదిగుబ్బ పిహెచ్సి అని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్వో

ప్రజాభూమి, ముదిగుబ్బ



ముదిగుబ్బ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఫైరోజా బేగం బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. హాస్పిటల్ ఆవరణ, రోగులున్న వార్డు, ల్యాబ్ గది, మందుల గదులను పరిశీలించి మందుల రిజిస్టర్లు తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది తో మాట్లాడారు. సిబ్బందికి ప్రభుత్వం ఇచ్చిన సర్వేలలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు తెలుసుకొని వాటికి సలహాలు సూచనలు అందజేశారు. ఎన్సిడిసిడి సర్వే, ఆర్బిఎస్కె సర్వే, ఎల్సిడిసి సర్వేలు జరుగుతున్న విధానం గూర్చి అడిగి తెలుసుకున్నారు. రాబోయే వేసవికాలంలో ప్రబలే వడదెబ్బ అతిసారాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో డయేరియా పై పర్యవేక్షించాలని, అదేవిధంగా ప్రతి ఫ్రైడే ను డ్రైడేగా పాటించేలా పర్యవేక్షించాలని వైద్యులకు ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో వైద్యాధికారి డా.రాజేంద్ర, సిహెచ్ఓ సరస్వతమ్మ, కమ్యూనిటీ ఆరోగ్య అధికారులు, సీనియర్ అసిస్టెంట్ దిలీప్, పిహెచ్సి సిబ్బంది ఉన్నారు.

## ఆకతాయిల చేష్టలతో నిప్పు -కాలిపోయిన మామిడి తోట

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మండలం కొటిపి గ్రామ పొలాల్లో ఆకతాయి చేష్టల కారణంగా మామిడి తోట కాలిపోయిన సంఘటన చోటుచేసుకుంది. ఎండు గడ్డికి కొందరు ఆకతాయిలు నిప్పు పెట్టడంలో తిప్పన్న అనే రైతుకు చెందిన మామిడి తోట కాలి బూడిదైంది. మామిడి తోట చుట్టూ గడ్డి ఎండిపోవడంతో అటుగా వెళ్లే ఆకుతాయిలు నిప్పు పెట్టారు. మంటలు చెలరేగి తోటకు ఆనుకుని ఉన్న కంచికి అంటుకొని ఏపుగా పెరిగిన మామిడి చెట్లు కాలిపోయాయి. వేసవికాలంలో ఆకతాయిలు చేసే చేష్టలకు మామిడి తోట రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తిప్పన్నకు చెందిన మామిడి చెట్లతో పాటు డ్రిప్ పరికరాలు కాలిపోవడంతో సుమారు రూ.3 లక్షల వరకు నష్టం వాటినట్లు బాధితుడు వాపోయారు. ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని రైతు తిప్పన్న విజ్ఞప్తి చేశారు.

## దివ్యాంగ క్రికెటర్ కు ఆర్థిక చేయూత -టోర్నమెంట్ లో రాణించాలని ఆకాంక్ష

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం ప్రాంతానికి చెందిన దివ్యాంగ క్రికెటర్ వసంత్ కుమార్ కు పలువురు క్రీడాభిమానులు ఆర్థిక సహకారం అందించారు. బుధవారం లేపాక్షి దేవాలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ రూ. 5 వేల ఆర్థిక సహకారాన్ని వసంత కుమార్ కు అందజేశారు. అదేవిధంగా వైకాపా నేత వేణురెడ్డి సైతం తనవంతుగా వసంత్ కుమార్ కు ఆర్థిక సహకారం అందించారు. ఈ నెల 15 నుండి 18వ తేదీ వరకు నేపాల్లో జరిగే టీ-20 సిరీస్ కు ఇండియన్ టీం కు వసంత్ కుమార్ సారథ్యం మహిస్తున్నారు. వసంత్ కుమార్ టోర్నమెంట్ లో రాణించి భారత జట్టుకు అగ్రభాగాన నిలబెట్టాలని ఆకాంక్షించారు. అనంతరం వసంత్ కుమార్ ను ఘనంగా సత్కరించారు.



## కార్మిక చట్టాలను కాల రాస్తే సహించేది లేదు -పారిశ్రామికవేత్తలకు వత్తాసు పలుకుతున్న కేంద్రం

### -సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాసే విధంగా వ్యవహరిస్తోందని, ఎంతోమంది ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రూపుమాపే విధంగా ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు వత్తాసు పలికే విధంగా చర్యలు తీసుకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక ఇందిరాపార్క్ నుండి ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సర్కిల్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు, పట్టణ కన్వీనర్ వీఆర్ రాము మాట్లాడుతూ,

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మికులను కట్టు బానిసలుగా చేసేందుకు ప్రయత్నాలు చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను అమలు చేయాలని, రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని గతంలో ఎంతోమంది కార్మిక నేతలు ప్రాణ త్యాగాలు చేశారన్నారు. స్వాతంత్ర్యానికి ముందు నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలు మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని, కోవిడ్ కాలంలో దుర్మార్గంగా పార్లమెంట్, బయట ఎలాంటి చర్చ జరపకుండా 2019లో వేతనాల కోడ్, 2020 పారిశ్రమల సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ ఆమోదించింది రెండు రోజుల్లోనే రాష్ట్రపతి ఆమోద ముద్ర పొందిందన్నారు. మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత వీటిని అమలు చేయడానికి ముమ్మరంగా ప్రయత్నం చేస్తోందని, ఏనాడైనా అమలు ఉత్తర్వులు ఇస్తామని ఫ్రీ బడ్జెట్ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కార్మిక నాయకుల సమక్షంలో ప్రకటించిందని, దీనిని ఖండిస్తూ. కార్మిక నాయకులంతా వ్యతిరేకించారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా భారీగా నిరసన తెలియజేయాలని కార్మిక సంఘాలకు పిలుపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్మిక వర్గానికి ప్రస్తుతం అరకొరగా ఉన్న కార్మిక చట్టాలను కుదించడమే లేబర్ కోడ్లు ముఖ్య ఉద్దేశంగా చెప్పారు. ఈ లేబర్ కోడ్లు అమలులోకి వస్తే కార్మికులు సంఘం పెట్టుకొనే అధికారం ఉండదని, కనీస వేతనం పెరిగిన ధరలు అనుగుణంగా వేతనం అడిగే అవకాశాలను కోల్పోతామ న్నారు. లాభాలు బట్టి బోనస్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ ఉద్యోగ భద్రత, సమ్మె చేసే హక్కు ను కార్మికులు కోల్పోవాల్సి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు, రైతులను ఇబ్బందికరంగా మార్చే చట్టాలను అమలు చేయకుండా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు రికార్డ్ బి యూనియన్ నాయకులు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సదాశివరెడ్డి, నందీశ్వర, లక్ష్మయ్య, మారుతి రెడ్డి, గంగాధర, సూగూరు నారాయణప్ప, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి జగదీష్, అధ్యక్షులు మల్లికార్జున, చంద్ర, అంగన్వాడి యూనియన్ నాయకురాలు ప్రాజెక్ట్ కార్యదర్శి అరుణ, సెక్టర్ లీడర్స్ శైలమ్మ, నాగమ్మ, విజయలక్ష్మి, హెల్పర్ అనిత, హాస్పి టల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నాగరాజు, జాఫర్, హరి, ఆది పాల్గొన్నారు.

## చేనేత రంగానికి పూర్వ వైభవాన్ని తీసుకువస్తాం -యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తాం

### -మహిళలకు శిక్షణతో పాటు ఋణాలు అందిస్తాం
### -బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

ప్రజాభూమి, హిందూపురం టౌన్





ఆదరణకు నోచుకోలేక వెనుకబడిన చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకురావాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పించి ముందుకెళుతున్నట్లు బిసి సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని గుడ్డం రంగనాథ స్వామి ఆలయ సమీపంలో ఉన్న చేనేత పారిశ్రామిక శిక్షణ కేంద్రం ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి కుట్టు మిషన్ లో బట్టలను కుట్టారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవితతో పాటు మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాసరావు, డి ఆర్ డి ఏ పి డి నరసయ్య, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, టిడిపి జిల్లా అధ్యక్షులు అంజినప్ప లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హిందూపురం పట్టణంలో చేనేత కార్మికులు ఎక్కువగా ఉండడంతో 1986వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు, అప్పటి మంత్రి రామచంద్రారెడ్డిలు ప్రారంభించి చేనేత పై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. నాటి నుంచి కొన్ని సంవత్సరాల పాటు ఇది అభివృద్ధి బాటలో నడిచిందని తెలిపారు. అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, వైసీపీలు దీనిని పూర్తిగా విస్మరించడంతో ఈ శిక్షణా కేంద్రం మూతపడిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఈ ప్రాంతంలో చేనేత తో పాటు మహిళలకు, యువకులకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలని ప్రత్యేక చొరవ చూపారన్నారు. అందులో భాగంగానే శిక్షణ కేంద్రాన్ని పునః ప్రారంభించా మన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని సంకల్పించి ముందుకు పోతున్నట్లు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అంటేనే చేనేతకు మారుపేరన్నారు. అలాంటి చేనేత ఆదరణ లేక వెనకబడి ఉందన్నారు. దీనిని ఎలాగైనా వెలుగులోకి తీసుకురావాలని సంకల్పించి, చేనేతకు పూర్వ వైభాన్ని తీసుకురావాలన్న ఉద్దేశంతో ముందుకు పోతున్నమన్నారు. దీంతోపాటు యువతీ, యువకులకు వివిధ రంగాలలో శిక్షణను ఇచ్చి వారికి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. ప్రత్యేకంగా మహిళలకు కుట్టులో శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి కుట్టు మిషన్లను సైతం ఉచితంగా అందిస్తామన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలన్న ఉద్దేశంతో ప్రత్యేక ఋణాలను సైతం మంజూరు చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెరవేరుస్తున్నారన్నారు. ఇప్పటికే పెన్షన్ పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ అందజేయడం జరిగిందని, త్వరలో తల్లికి వందనం, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రైతు భరోసా తదితర పథకాలు అమలు చేస్తామన్నారు. దీంతోపాటు కేంద్ర ప్రభుత్వ సహకారాలతో పోలవరం ప్రాజెక్టు, అమరావతి అభివృద్ధి, చేపట్టడం జరిగిందన్నారు. చేనేత కార్మికులకు వివిధ రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. యువతి, యువ కులకు ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని వారం దరూ ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ అధికారులతో పాటు పలువురు కౌన్సిలర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగల తగులుకుని చిరుత మృతి గుట్టుచప్పుడు కాకుండా పూడ్చివేత

### చిరుత మృతదేహాన్ని పరిశీలిస్తున్న అటవీ శాఖ అధికారులు

ప్రజాభూమి, పులివెందుల (లింగాల)



విద్యుత్ తగులుకొని చిరుత మృతి చెందిన సంఘటన వైయస్సార్ జిల్లా పులివెందుల నియో జకవర్గం, సింహాద్రిపురం మండలం బలపనూరు కొత్తపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామంలో ఓ రైతు పంట రక్షణ కోసం అమర్చిన విద్యుత్ కంచె తగులుకొని చిరుత మృతి చెందినట్లు వెల్లడయిం ది. అయితే ఐదు రోజుల క్రితం చిరుత మృతి చెందినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మృతి చెందిన చిరుతనుఆ రైతు గుట్టుచప్పుడు కాకుండా లింగాల మండలం రామాపురం అడవి ప్రాంతంలో పూడ్చి వేసినట్లు తెలుస్తోంది. ఇదిలా వుండగా ఇదివరకు బలపనూరుకు చెందిన ఓ రైతు రామాపురం సరిహద్దులో పులిపిల్లులు కనిపించాయని, పులి పిల్లలు నెమళ్ల గుంపును తరుముకుంటూ వెళ్లినట్లు రైతు తెలిపారు. ఈ నేపద్యంలో ఫారెస్ట్ రేంజర్ శ్రీనివాసులు పులి పిల్లలు కనిపించిన ప్రదేశానికి వెళ్లారు. అవి పిల్లలు కావని అడవి పిల్లుల అడుగుజాడలని మీడియాకు వివరించారు. ప్రస్తుతం రామాపురం అడవుల్లో పూడ్చి వేసిన చిరుత మృతదేహాన్ని వెలికి తీసి పరిశీలిస్తున్నారు. ఈ నేపథ్యంలో పంట పొలాలకు వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు

## సంస్కారం లేని విద్య ప్రమాదకరం: పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె :

సంస్కారం లేని విద్య చాలా ప్రమాదకరమని కాబట్టి ప్రతి విద్యార్థి నైతిక విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలని పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డిలు పేర్కొన్నారు. స్థానిక గండి రోడ్డులో ఉన్న నారాయణ విద్యా సంస్థల్లో 10వ తరగతి విద్యార్థులకు విడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి, వ్యక్తిత్వ వికాసకుడు షఫీలు హజరైనారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బంగారు, వెండి, డబ్బు, భూములు, ఇల్లు, స్థలాలు వీటన్నిటికంటే విద్య విలువైన సంపదని అన్నారు. చదువుతో పాటు సంస్కారం అనేది ముఖ్యం అన్నారు. మానవ జీవితంలో విద్యార్థి దశ స్వర్ణ యుగమని దానిని సద్వినియోగం చేసుకుంటే విజేతలు అవుతారని చెప్పారు. నారాయణ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. అనంతరం సంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాసకుడు షఫీ, నారాయణ పాఠశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత పొన్నతోట గంగాధర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, రమణ, నాగరాజు, వినయ్, టిడిపి నాయకులు జివి రమణ, మైసూరారెడ్డి పాల్గొన్నారు.




## వెలిగల్లు లిఫ్ట్ పనులకు బ్రేక్

ప్రజాభూమి, కడప

అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గ పరిధిలోని వెలిగల్లు లిఫ్ట్ పనులు టెండరు దశను దాటలేదు. 2021లో జిల్లా జలవనరుల శాఖ రూ.90 కోట్లతో కూడిన వెలిగల్లు లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు టెండరు పిలి చింది. నార్-పోయా కాంట్రాక్టు సంస్థ లు సంయుక్తంగా టెండరును దక్కిం చుకున్నాయి. అగ్రిమెంట్ కుదుర్చుకున్నాయి. టెండరు అగ్రిమెంట్ ప్రకారం జలనవరుల శాఖ 34 ఎకరాల భూసేకరణ చేసి భూములు అప్పగించాల్సి ఉంది. జిల్లా జలవనరులశాఖ 34 ఎకరాలను సర్వే చేసి, అర్హులైన రైతులను సైతం గుర్తించింది. ప్రభుత్వ భూమి ఆరు ఎకరాలు, ఫారెస్టు భూమి రెండు ఎకరాల, మిగిలిన 24 ఎకరాలు డికెటి, ఇతర పట్టా భూములు ఉన్నట్లు తేల్చింది. రూ.6 కోట్లు పరిహారానికి నిధులను మంజూరు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. భూములు కోల్పోతున్న రైతులకు నాలుగేళ్లుగా పరిహారం నిధులు విడుదల చేసిన పాపాన పోలేదు. ఫలితంగా సదరు కాంట్రాక్టు సంస్థలు ఎత్తిపోతల పనులు చేపట్టడం సాధ్యంకాదని తేల్చిచెప్పినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఎత్తిపోతల పనుల కాంట్రాక్టును క్లోజ్ చేయాలని కోరుతూ జలవనరుల శాఖను కోరింది. జిల్లా జలవనరుల శాఖ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. 2024 డిసెంబర్‌లో కాంట్రాక్టును రద్దు చేసినట్లు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం గమనార్హం. ప్రభుత్వ అసమర్థ నిర్వాకం ఏటా తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్న గాలివీడు మండల రైతాంగం ఆశలపై నీళ్లు చల్లడం తీవ్ర నిరాశను కలిగించింది. దీనిపై వెలిగల్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌ను సంప్రదించగా వెలిగల్లు ఎత్తిపోతల పనులను రద్దు చేసిన మాట వాస్తవమేనని అంగీకరించడం గమనార్హం. పరిహారం నిధుల ప్రతిపాదనలు ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని పేర్కొనడం గమనార్హం.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677